

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


**Voice of the leader**

కుటుంబ సభ్యులతో కలిసి అలిపిరి మార్గంలో తిరుమల కొండకు కాలినడకన వెళ్తున్న ఆరేళ్ల చిన్నారి లక్షిత చిరుత దాడిలో మృతి చెందడం అత్యంత విషాదకరం. కళ్లముందే క్రూర జంతువు కూతురిని లాక్కెళ్లిపోతే ఆ బాధ వర్ణనాతీతం. పాప తల్లిదండ్రులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా. కొన్ని రోజుల క్రితం చిరుత దాడిలో బాలుడు గాయపడ్డ ఘటన జరిగింది. అప్పుడే టీటీడీ మరిన్ని రక్షణ చర్యలు చేపట్టి ఉంటే ఈ ఘోరం తప్పేది. అధికారులు సమర్ధ ప్రణాళికతో వ్యవహరించి, తగిన రక్షణ చర్యలతో భక్తుల భయాన్ని తొలగించాలి. - నారా చంద్రబాబునాయుడు

**యువగళం జైత్రయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం: **2441.9 కి.మీ.**

12-8-2023 నడిచిన దూరం: **21.9 కి.మీ.**

# పేదల సంక్షేమం... ఘనులెవ్వరు?

## చిత్తశుద్ధితో అండగా ఉన్న చంద్రబాబా ? నవ మోసాల జగనా?

- పేదల కోసం చంద్రబాబు బడ్జెట్లో చేసిన ఖర్చు 18 %
- నవరత్నాల పేరుతో పేదలను వంచిస్తున్న జగన్ చేసిన వ్యయం 12 %
- డ్వాక్రా మహిళలను మోసం చేసిన ముఖ్యమంత్రి మహిళా పక్షపాతా?
- వంద సంక్షేమ పథకాలను రద్దు చేసిన ముఖ్యమంత్రి ఎవరి పక్షం ?
- అబద్ధాల జగన్‌రెడ్డిపై అచ్చెన్నాయుడు ధ్వజం



పేదల సంక్షేమం ప్రభుత్వాల బాధ్యత అన్నది నిర్వివాదాంశం. అయితే వారిని నిజంగా ఆదుకునేవారెవరు? ... ఉన్నదాంట్లో వారికి ఎక్కువ ఇచ్చినవారా? తక్కువ ఇచ్చినవారా? తక్కువ ఇచ్చినవారే ఘనుడు... అది నేనేనని వింత వాదన చేస్తున్నారు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి.

సంక్షేమ పథకాల అమలుపై అనునిత్యం అసత్యాలు పలుకుతూ పబ్బం గడుపుకోవాలని ఆరాటపడుతున్న జగన్‌రెడ్డి వైఖరిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతూ రాష్ట్ర తెలుగుదేశం అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు శనివారం నాడు వివరణాత్మక బహిరంగ లేఖ రాశారు.

### ఎవరెంత చేశారు?

2018 - 19లో అప్పటి చంద్రబాబు ప్రభుత్వం రూ.34,790 కోట్లు సంక్షేమం కోసం ఖర్చు చేయగా... 2022-23లో జగన్‌రెడ్డి ప్రభుత్వం కేవలం రూ.31,500 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టింది. రాశిపరంగా చంద్రబాబే సంక్షేమంపై ఎక్కువ ఖర్చు చేశారు. ముఖ్యంగా గమనించవలసింది ఏమంటే... 2018-19లో మొత్తం బడ్జెట్ వ్యయం రూ.1,91,623 కోట్లలో చంద్రబాబు సంక్షేమంపై బడ్జెట్‌లో 18.21% ఖర్చు చేయగా.. జగన్‌రెడ్డి 2022-23లో

- మిగతా 2లో..

# జగన్‌కు దళితులను గౌరవించే మనసులేదు!



- అందుకే దళితమంత్రిని మోకాళ్లపై నిలబెట్టారు
- ఆంధ్రులు గర్వపడేలా అమరావతిని నిర్మిస్తాం
- అధికారంలోకి వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తాం
- జగన్ పాలనలో అత్యధికంగా నష్టపోయింది దళితులే
- దళితులపై పెట్టిన తప్పుడు కేసులన్నీ రద్దుచేస్తాం
- దళితులతో ముఖాముఖిలో యువనేత లోకేష్

5

# చట్ట సభలు ఎటుపోతున్నాయి?

- నిరంతరం దిగజారుతున్న పనిదినాలు
- 120 నుండి 65కు తగ్గిన వార్షిక పార్లమెంట్ పనిదినాలు
- కేరళ సభ పనిదినాలు -48, హిమాచల్-31, ఆంధ్ర-15
- గందరగోళాలతో సభా సమయం వృథా
- చర్చలు లేకుండానే బిల్లుల ఆమోదం
- పసలేని ప్రసంగాలు, పరస్పర రాజకీయ ఆరోపణలు
- పెద్ద సంఖ్యలో సభ్యుల గైర్హాజరు

7



లోపలి పేజీల్లో..


చిరుత దాడిలో బాలిక మృతికి చంద్రబాబు సంతాపం 2

ఉగాది వరకూ ఎందుకు, ఇప్పుడే ఎన్నికలు పెట్టండి: బొండా 7

జగన్ రెడ్డిది కులపాలన: సయ్యద్ రఫీ 8

పోలీసుస్టేషన్‌పై దాడి చేస్తే పట్టించుకోరా: కొల్లు 9

తాడేపల్లి ప్యాలెస్ కోసం ప్రజాధనం దోచుకున్న జగన్: అనురాధ 11

కొత్త ప్రభుత్వంలో జగన్ కోర్టుల చుట్టూ తిరగాల్సిందే: పవన్ 11

# పేదల సంక్షేమం... ఘనులెవ్వరు?

## చిత్తశుద్ధితో అండగా ఉన్న చంద్రబాబా ? నవ మోసాల జగనా?

(మొదటి పేజీ తరువాయి)

మొత్తం బడ్జెట్ వ్యయం రూ.2,57,257 కోట్లలో కేవలం 12.24% మాత్రమే వ్యయం చేశారని అచ్చెన్నాయుడు వివరించారు. ఎవరు పేదల పక్షపాతి? చంద్రబాబా? జగనా?

జగన్‌రెడ్డి మొదటి నాలుగేళ్ల పాలనలో మొత్తం బడ్జెట్ వ్యయం రూ.9,39,799 కోట్లు ఉండగా, అందులో కేవలం రూ.1,52,290 కోట్లు సంక్షేమానికి ఖర్చు చేశారు. అనగా మొత్తం బడ్జెట్ ఖర్చులో కేవలం 16.20% మాత్రమే. అయినా నేనే ఘనుడిని అని మొండిగా వాదిస్తారు ముఖ్యమంత్రి.

కాగ్ నివేదికలు, సీఎఫ్ఎంఎస్ సమాచారం, బడ్జెట్ పత్రాల ప్రకారం జగన్‌రెడ్డి ఇప్పటి వరకు రూ.1,52,290 కోట్లు సంక్షేమంపై ఖర్చు చేసి సాక్షి పత్రిక ప్రకటనల్లో, బహిరంగ సభల్లో రూ.2.30 లక్షల కోట్లు వ్యయం చేసినట్లు అసత్యాలు చెప్తుతారు. ప్రభుత్వ అంకెలు వాస్తవాలను దాచవు కదా! అయినా అబద్ధాల పునాదుల పై అధికార కోటలు కట్టాలనుకునే జగన్‌రెడ్డి నిస్సిగ్గుగా చంద్రబాబు కంటే తనే ఎక్కువ ఖర్చు చేసినట్లు ప్రజలను నమ్మించడానికి ప్రయత్నిస్తుంటారు.

### డ్వాక్రా మహిళలకు జగన్ ద్రోహం

సున్నావడ్డీ పథకం కింద డ్వాక్రా మహిళలకు ముఖ్యమంత్రి చేస్తున్న మోసాన్ని అచ్చెన్నాయుడు ఎండగట్టారు. గత చంద్రబాబు ప్రభుత్వం డ్వాక్రామహిళలకు రూ.5 లక్షల రుణం వరకు సున్నా వడ్డీ అందజేయగా.. జగన్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో, మేనిఫెస్టోలో ఆ పరిమితిని రూ.10 లక్షలకు పెంచుతానని హామీఇచ్చి.. అధికారంలోకి వచ్చాక మాట తప్పి, మడమ తిప్పి సున్నా వడ్డీ పరిమితిని రూ.3 లక్షల రుణాలకు దారుణంగా కుదించారని అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయి నా కూడా తాను మహిళా పక్షపాతినని నిస్సిగ్గుగా చెప్పుకుంటూ.. ప్రత్యర్థులపై ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆక్షేపించారు.

### నవరత్నాలు కాదు - నవ మోసాలు :

టీడీపీ ప్రభుత్వం ధరలు, పన్నులు పెంచకుండా, సంపద సృష్టించి పేదలను సొంత కాళ్లపై నిలబడే సాధికారితతో కూడిన సంక్షేమం అందించడం జరిగింది. పట్టిసీమ ద్వారా రూ.45వేల కోట్ల అధనపు పంట ఉత్పత్తి సాధనకు చంద్రబాబు కృషి చేశారు. కియా పరిశ్రమ స్థాపనతో రాష్ట్రానికి పన్నుల రూపంలో రూ.వేల కోట్ల ఆదాయం సమకూరింది. పోలవరం, అమరావతి నిర్మాణాల వల్ల ఉద్యోగాలు, ఉపాధి సమకూరాయి. రూ.5లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించి అన్ని జిల్లాల్లో పరి శ్రమలు స్థాపించి5.31లక్షల ఉద్యోగాలు కల్పించడం జరిగింది. 12 కేంద్ర విద్యా సంస్థలు స్థాపించి విద్యా, ఉపాధి పెంచడం జరిగింది. ఈ రకంగా సంపద సృష్టించి పేదలను సొంత కాళ్లపై నిలబడేలా సంక్షే మ పథకాలు అమలు చేశాడు చంద్రబాబు అని అచ్చెన్నాయుడు వివరించారు.

వైసీపీ ప్రభుత్వం సంపద సృష్టించకుండా, పెట్టుబడులు తరిమేస్తూ, పేదల పేరుతో తెచ్చిన అప్పులను కూడా వైసీపీ నేతలు మింగేస్తూ వడ్డీ చెల్లింపులకు పన్నుల బాదుడు, ఛార్జీల బాదుడుతో అన్ని వర్గాల పై మోయలేని భారాలు మోపుతున్నారు. అభివృద్ధి లేదు, సంక్షేమంలో కోతలు, కరెంటు కోతలు, సామాజిక న్యాయానికి పంగ నామాలు పెడుతున్నారని అచ్చెన్నాయుడు అగ్రహం వ్యక్తం చేశారు.

### నవ మోసాలు :

నవరత్నాల పేరుతో జగన్‌రెడ్డి చేస్తున్న నవమోసాలకు అచ్చెన్నాయుడు వివరించారు

1. **రైతు భరోసా కాదు.. రైతు దగా:** రైతు భరోసాకు రూ.50వేలు ఇస్తానని హామీ ఇచ్చి.. మాట తప్పి మడమ తిప్పి.. రూ.37,500కు కుదించారు. రెండో వైపు టీడీపీ అమలు చేసి అన్నదాత సుఖీభవ, డ్రిప్ ఇరిగేషన్ వంటి పథకాలు రద్దుచేసి ఒక్కోరైతుకు రూ.2 లక్షలు నష్టం చేశారు.
2. **అమ్మఒడి:** అమ్మఒడికి రూ.15వేలు ఇస్తానని హామీ ఇచ్చి, రూ.13వేలకు కోత కోశారు. నాన్న బుడ్డీలో రూ.70 వేలు కొట్టేస్తున్నారు. స్కాలర్ షిప్పులను బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, విదేశీ విద్య వంటి పథకాలను రద్దు చేశారు.
3. **పెన్షన్లు:** 2014-15లో చంద్రబాబు ప్రభుత్వ బడ్జెట్ రూ.1,11,824 కోట్లు మాత్రమే. అయినా పెన్షన్లను రూ.200 నుండి ఒకేసారి రూ.1000కి పెంచారు. తర్వాత మరో రూ.1000 పెంచి రూ.2000 చేశారు. అంటే చంద్రబాబు ప్రభుత్వం రెండు విడతల్లో రూ.1800 పెంచింది.
వైసీపీ ప్రభుత్వానికి 2019-20లో రూ.2,27,974 కోట్ల బడ్జెట్ ఉన్నప్పటికీ మొదటి విడతలో పెంచింది రూ.250 మాత్రమే. నాలుగేళ్లు పూర్తైనా పెంచిన మొత్తం కేవలం రూ.750 మాత్రమే. రూ.3వేల పెన్షన్ హామీపై మాట తప్పి మడమ తిప్పారు. పైగా ధరలు తారాస్థాయికి పెంచి ఒక చేత్తో ఇచ్చి రెండో చేత్తో ఇచ్చింది కొట్టేయడం అవ్వాతాతల్ని మోసం చేయడం కాదా?



4. **పేదలందరికీ ఇళ్లు:** సెంటు పట్టా పేరుతో పేదల్ని అప్పుల పాలు చేశారు. భూమి కొనుగోలులో రూ.7వేల కోట్లు వైసీపీ నేతలు మింగేశారు. ఓటీఎస్ పేరుతో ఒక్కొక్కరి నుండి రూ.10వేల నుండి రూ.40 వేల చొప్పున బలవంతంగా వసూల్ చేశారు. టీడీపీ ప్రభుత్వం ఐదేళ్లలో 12లక్షల ఇళ్లు నిర్మించగా, వైసీపీ ప్రభుత్వం అందులో 10% కూడా నిర్మించలేదు. 2.62లక్షల టిడ్కో ఇళ్లు పేదలకు ఇవ్వకుండా పాడుబెడుతున్నారు.
5. **ఫీజు రీయింబర్స్‌మెంట్:** చంద్రన్న 16 లక్షల మందికి ఇచ్చారు. ప్రస్తుతం 6 లక్షల మందికి కోత కోసి 10 లక్షల మందికి మాత్రమే ఇస్తున్నారు. చంద్రన్న ఒకే విడతలో ఇస్తే.. వైసీపీ ప్రభుత్వం నాలుగు విడతలలో విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారు.
6. **మద్య నిషేధం:** నాలుగేళ్లలో లక్ష కోట్లకు పైగా నాశిరకమైన మద్యం అమ్మి పేదల భార్యాబిడ్డల నోటి దగ్గరి సంపాదనను కొల్లగొడుతున్నారు. మద్యం రేట్లు మూడు రెట్లు పెంచడం ద్వారా రూ.40 వేల కోట్ల కమిషన్లు తాడేపల్లి ప్యాలెస్ దండుకున్నది నిజం కాదా? ఇందువల్లనే మద్య నిషేధంపై మాట తప్పి మహిళల మాంగళ్యాలను తెంచుతున్నారు. కమిషన్ల కోసమే డిజిటల్ పేమెంట్స్ పెట్టలేదు.
7. **జలయజ్ఞం:** టీడీపీ ప్రభుత్వం సాగు నీటి ప్రాజెక్టులపై ఐదేళ్లలో రూ.68వేల కోట్లు ఖర్చుచేయగా.. వైసీపీ ప్రభుత్వం చేసింది రూ.22వేల కోట్లు మాత్రమే. కృష్ణా - గోదావరి జలాలపై హక్కుల్ని కేంద్రానికి,తుంగబద్రపై హక్కుల్ని కర్ణాటకకు తాకట్టు పెట్టారు. రివర్స్ టెండరింగ్ పేరుతో పోలవరాన్ని దెబ్బ తీసి నదుల అనుసంధానానికి గండి కొట్టారు.
8. **ఆరోగ్య శ్రీ:** రూ.750 కోట్ల బకాయిలు చెల్లించనందున ఆరోగ్యశ్రీలో రోగులను ఆసుపత్రుల్లో చేర్చుకోవడం లేదు. 104, 108 అంబులెన్సులు అక్కరకు రాని చుట్టాలయ్యాయి. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చంద్రబాబు రోగుల సహాయం కోసం రూ.1523 కోట్లు ఖర్చు చేయగా, వైసీపీ ప్రభుత్వం ఖర్చు చేసింది రూ.429 కోట్లు మాత్రమే.
9. **ఆసరా:** వైసీపీ ప్రభుత్వం ఆసరా పేరుతో టోకరా వేసింది. మార్చి31,2019 నాటికిరూ.27,168 కోట్ల బకాయిలుంటే.. మాటతప్పి మడమ తిప్పి రూ.25,517 కోట్లకు తగ్గించాడు. ఇంకా రూ.6వేల కోట్లకు పైగా బకాయిలు చెల్లించకుండా మహిళల్ని మోసం చేస్తున్నారు. చంద్రబాబు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పసుపు-కుంకుమ ద్వారా ఒక్కో మహిళకు రూ.10 వేల వరకు ఇచ్చిన పథకాన్ని రద్దు చేశారు. అలాగే 45 సంవత్సరాలు నిండిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు హామీ ప్రకారం పెన్షన్ ఇచ్చి ఉంటే ఒక్కొక్కరికి రూ.1.80 లక్షల చొప్పున లబ్ధి కలిగేది. హామీపై మాటతప్పి. మడమ తిప్పి రూ.75వేలు అంటూ ఒక్కో మహిళకు రూ.1.05 లక్షలు ఎగ్గొట్టి మోసం చేశారు.

ఈ రకంగా నవరత్నాలు నవ మోసాలయ్యాయని, జగన్ ప్రభుత్వం ఇచ్చేది గోరంత.. కొట్టేసేది కొండంత.. ప్రచారం జగమంత అని అచ్చెన్నాయుడు ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.

### వాహన మిత్ర పథకం - పచ్చి మోసం

వాహనమిత్ర పథకం కింద ప్రతి ఆటో డ్రైవర్‌కు ఒకవైపు సంవత్సరానికి రూ.10 వేలు మాత్రమే ఇస్తూ.. రెండోవైపు పలు విధాలుగా లక్ష రూపాయల భారాన్నివారిపై జగన్‌రెడ్డి మోపారని అచ్చెన్నాయుడు వివరాలు తెలిపారు. పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు రూ.25వేలు, డ్రైవర్లపై జరిమానాలు-రూ.10 వేలు, పెరిగిన మద్యం ధరల భారం-రూ.45 వేలు,రోడ్లపై గుంతల వల్ల పెరిగిన రిపేర్ల ఖర్చు-రూ.15 వేలు, ఫిట్‌మెంట్, బ్రేక్ సర్వీస్, గ్రీన్ ట్యాక్స్ భారం రూ.5 వేలు.

### టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన 120 సంక్షేమ పథకాల రద్దు

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అమలు చేసిన అన్న క్యాంటీన్లు, పెళ్లి కానుకలు, పండుగ కానుకలు, విదేశీ విద్య, నిరుద్యోగ భృతి, రైతు రుణమాఫీ లాంటి చంద్రన్న ప్రవేశపెట్టిన 120 సంక్షేమ పథకాలను జగన్ ప్రభుత్వం రద్దు చేసిందని అచ్చెన్నాయుడు అవేదన వ్యక్తం చేశారు.

వర్గాలవారీగా రద్దయిన పథకాలు : బీసీ సంక్షేమ పథకాలు-30, ఎస్సీ 27, ఎస్టీ, 29, మైనారిటీ 11, రైతు 13, మహిళా సంక్షేమం 10.

### సబ్ ప్లాన్ నిధుల దారి మళ్ళింపు

బీసీ సబ్‌ప్లాన్ నిధులు - రూ.75,760 కోట్లు, ఎస్సీ-రూ.28,149 కోట్లు, ఎస్టీ - రూ.5,355 కోట్లు, మైనార్టీ- రూ.5,400 కోట్లు... మొత్తం రూ.1,14,664 కోట్లు.

సెంటు పట్టా పేరుతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన 20వేల ఎకరాల అసైన్‌మెంట్ భూముల్ని బలవంతంగా లాక్కుని అధికారగణం సామాజిక న్యాయం గొంతు కోశారని అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల్ని దగా చేస్తూ.. పేదల ఉద్ధారకులుగా భ్రమలుగొల్పడానికి వేల కోట్ల ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. కొంత మందిని కొంత కాలం మోసం చేయగలరు గానీ,ఎల్లవేళలా మోసం చేయడం ఎవరితరం కాదు అని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

---

### చిరుత దాడిలో
### బాలిక మృతి బాధాకరం: చంద్రబాబు

అమరావతి: తిరుమల నడకదారిలో చిరుత దాడిలో ఆరేళ్ల బాలిక మృతి చెందిన సంఘటనపై టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు సంతాపం తెలియజేశారు. కుటుంబసభ్యులతో కలిసి అలిపిరి మార్గంలో తిరుమల కొండకు కాలినడకన వెళ్తున్న ఆరేళ్ళ చిన్నారి లక్షిత చిరుత దాడిలో మృతి చెందడం అత్యంత విషాదకరమన్నారు. కళ్ళముందే క్రూర జంతువు కూతురిని లాక్కెళ్లిపోతే ఆ బాధ వర్ణనాతీతం.. పాప తల్లిదండ్రులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.. కొద్దిరోజుల క్రితం చిరుత దాడిలో బాలుడు గాయపడ్డ ఘటన జరిగింది. తరువాతయినా టీటీడీ మరిన్ని రక్షణ చర్యలు చేపట్టి ఉంటే ఈ ఘోరం తప్పేది. అధికారులు సమర్థవంతమైన ప్రణాళికతో వ్యవహరించి, తగు రక్షణతో భక్తుల్లో భయాందోళనలు తొలగించాలన్నారు.

---

## స్వాతంత్ర్య దినోత్సవం రోజున విశాఖకు టీడీపీ అధినేత చంద్రబాబు

### విజన్ డాక్యుమెంట్ 2047 ఆవిష్కరణ
### సాయంత్రం రెండు కి.మీ మేర బీచ్ వాక్

విశాఖపట్నం: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ నెల 15వ తేదీన టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు విశాఖపట్నంలో పర్యటిస్తారని పార్టీ నాయకులు తెలిపారు. ఆగస్టు 15 వేడుకల ఏర్పాట్లపై శనివారం విశాఖలో టీడీపీ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు చినరాజప్ప, బండారు సత్యనారాయణ మూర్తి, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ, విశాఖ పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ... ఆగస్టు 15వ తేదీన



చంద్రబాబు విశాఖ వస్తున్నారు. భవిష్యత్తు రాష్ట్ర ప్రణాళికలో భాగంగా విజన్ డాక్యుమెంట్ 2047 ఆవిష్కరిస్తారు. బీచ్ రోడ్డులో సాయంత్రం 4 గంటలకు ఎన్టీఆర్ విగ్రహం నుంచి రెండు కి.మీ మేర బీచ్ వాక్ చేస్తారు. భవిష్యత్తులో మానవ వనరుల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని డాక్యుమెంట్ రూపొందించినట్లు పల్లా శ్రీనివాస్ తెలిపారు.

---

### పోలీసు స్టేషన్ మీద దాడి చేసినా
## కేసు లేదా సీఎం గారూ: వర్ల



అమరావతి: అనంతపురంలో వైసీపీ నాయకులు పోలీసు స్టేషన్‌పై దాడి చేసి పోలీసులను కొట్టి, మహిళా పోలీసు బట్టలు లాగి అవమానించినా కేసులు లేకపోవటంపై ముఖ్యమంత్రి తీరును టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య తప్పుబట్టారు. ముఖ్యమంత్రి గారూ! మీ నాయకుల.. పోలీసు స్టేషన్ పై దాడి, పోలీసులను కొట్టడం, మహిళా కానిస్టేబుల్ ను అవమానించడం, ఆమె చున్నీ లాగడం, అక్రమ మద్యం కేసు ముద్దాయిలను విడిపించుకొని పోవడం, ఇంత జరిగినా, మీ వాళ్ల మీద ఏ కేసు లేకుండా పోలీసులను మీరు నియంత్రించిన తీరు అభినందనీయం. పోలీసుల దుస్థితి దయనీయమని వర్ల వ్యంగాస్త్రాలు సంధించారు.

# పెదకూరపాడు నియోజకవర్గంలో హోరెత్తిన యువగళం

## గ్రామగ్రామాన యువనేతకు ఆత్మీయ స్వాగతం ◆ తాడికొండ నియోజకవర్గంలోకి ప్రవేశించిన పాదయాత్ర















పెదకూరపాడు: పెదకూరపాడు అసెంబ్లీ నియోజకవర్గంలో 3రోజులపాటు హోరెత్తిన యువగళం పాదయాత్ర శనివారం సాయంత్రం విజయవంతంగా పూర్తయింది. 182వ రోజు యువనేత లోకేష్ పాదయాత్ర గారపాడు క్యాంప్ సైట్ నుంచి ప్రారంభం కాగా గ్రామగ్రామాన ప్రజలు నీరాజనాలు పడుతూ ఆత్మీయ స్వాగతం పలికారు. భారీ గజమాలలు, బాణాసంచా మోతలు, డప్పు శబ్ధాలతో యువగళం పాదయాత్ర జాతరను తలపించింది. దారిపొడవునా వివిధ వర్గాల ప్రజలు నాలుగేళ్ల జగన్మోహన్ రెడ్డి అరాచకపాలనలో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను యువనేతకు చెప్పుకున్నారు. మరో తొమ్మిది నెలల్లో రాబోయే చంద్రన్న ప్రభుత్వం అన్నివర్గాలకు బాసటగా నిలుస్తుందని భరోసా ఇస్తూ యువనేత ముందుకు సాగారు. పెదకూరపాడులో దళితులతో ముఖాముఖి సమావేశమై వారి సాధకబాధకాలను తెలుసుకున్నారు. గారపాడు నుంచి ప్రారంభమైన యువనేత లోకేష్ పాదయాత్ర లగడపాడు, పెదకూరపాడు, లింగంగుంట్ల, పొడపాడు మీదగా సిరిపురం శివార్లలో తాడికొండ అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించింది. సిరిపురం శివార్లలో మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ నేతృత్వంలో యువనేతకు తాడికొండ ప్రజలు ఘనస్వాగతం పలికారు. స్వాగతద్వారాలు, గజమాలలు, బాణాసంచా మోతలతో యువనేతను స్వాగతించారు. 182వరోజు యువనేత లోకేష్ 21.9 కి.మీ.ల పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళ పాదయాత్ర 2441.9 కి.మీ.ల మేర పూర్తయింది. ఆదివారం నాడు యువనేత లోకేష్ తాడికొండ నియోజకవర్గం రావెలలో అమరావతి రైతులతో ముఖాముఖి సమావేశమై వారి కష్టాలను తెలుసుకోనున్నారు.











# జగన్‌కు దళితులను గౌరవించే మనసులేదు!

- అందుకే దళితమంత్రిని మోకాళ్లపై నిలబెట్టారు
- ఆంధ్రులు గర్వపడేలా అమరావతిని నిర్మిస్తాం
- అధికారంలోకి వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తాం
- జగన్ పాలనలో అత్యధికంగా నష్టపోయింది దళితులే
- దళితులపై పెట్టిన తప్పుడు కేసులన్నీ రద్దుచేస్తాం
- దళితులతో ముఖాముఖిలో యువనేత లోకేష్




పెదకూరపాడు: ముఖ్యమంత్రి జగన్‌కు దళితులకు కనీస గౌరవం ఇచ్చే మనస్సు లేదు, మంత్రి పినిపే విశ్వరూప్ మోకాళ్ళపై కూర్చోబెట్టారు, ఇంకో మంత్రి నారాయణ స్వామిని కూడా గతంలో వేదికపై నిలబెట్టి అవమానించారు, అదీ జగన్ దళితులకు ఇచ్చే గౌరవమని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. పెదకూరపాడులో ఎస్సీ సామాజికవర్గం ప్రతినిధులతో యువనేత లోకేష్ ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... దళిత ద్రోహి జగన్ విదేశీ విద్యకి అంబేద్కర్ పేరు తొలగించాడు. దళితులకు గత ప్రభుత్వం అమలు చేసిన 27 దళిత సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేశాడు, ప్రశ్నించిన దళితులను కిరాతకంగా చంపేసాడు. కరోనా సమయంలో మాస్క్ అడిగిన దళిత డాక్టర్ సుధాకర్ ని వేధించి చంపేశారు. తాడిపత్రి సీఐ ఆనందరావుని తప్పుడు కేసులు పెట్టలేదని వేధించి చంపేశారు. నాసిరకం మద్యంపై ప్రశ్నించిన దళితయువకుడు ఓం ప్రతాప్ ని పుంగనూరు లో పాపాల పెద్దిరెడ్డి చంపేసాడు. దళితులను చంపేస్తుంటే సంఘాలు భయపడి మాట్లాడటం లేదు. దళిత రైతుల పై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టారు. దళిత రైతులకి సంకెళ్లు వేసి తీసుకెళ్లారు.

## అమరావతిలో పనులు ప్రారంభిస్తాం

టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమరావతి పనులు తిరిగి ప్రారంభిస్తాం. 5 కోట్ల ఆంధ్రులు గర్వపడే విధంగా ప్రజారాజధాని అమరావతి నిర్మిస్తాం. ఒకే రాష్ట్రం - ఒకే రాజధాని అమరావతి. అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. టీడీపీ హయాంలో 6 లక్షల ఉద్యోగాలు వచ్చాయని వైసిపి ప్రభుత్వం శాసనసభ సాక్షిగా ప్రకటించింది. జగన్ ది ఫ్యాక్షన్ మెంటాలిటీ. అందుకే అభివృద్ధి జరగకూడదు. అందరూ నా కింద బ్రతకాలి అని అనుకుంటాడు. కక్ష సాధింపు లో భాగంగా ఉపాధి హామీ పథకంలో కూడా జగన్ రాజకీయం చేస్తున్నాడు. తొలగించిన వారిని టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే తొలగించిన వారిని తిరిగి ఉద్యోగం లో చేర్చుకుంటాం.

## దళితులపై అక్రమ కేసులన్నీ రద్దుచేస్తాం!

ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే దళితులపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. రాజకీయాల కోసం దళిత యువకుల భవిష్యత్తు దెబ్బతీస్తున్నాడు. సొంత బాబాయ్ ని లేపేసిన వాడు దర్జాగా రోడ్డు మీద తిరుగుతున్నాడు.. ఏపిలో అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదు... రాజారెడ్డి రాజ్యాంగం అమలు అవుతుంది. అధికారంలోకి వచ్చాక జగన్ అక్రమంగా పెట్టిన కేసులు అన్ని తొలగిస్తాం.

## దళితులకోసం నేను జైలుకు వెళ్లా!

అమరావతి దళిత రైతుల తరపున పోరాటం చేసినందుకు మొదటిసారి పోలీస్ స్టేషన్ కి వెళ్ళాను. దళిత యువతి రమ్యని హత్య చేసినప్పుడు నేను పోరాడినందుకు నేను రెండో సారి పోలీస్ స్టేషన్‌కి వెళ్ళాను. దళిత డ్రైవర్ సుబ్రమణ్యంని చంపేసిన ఎమ్మెల్సీ అనంతబాబుకి వైసిపి నేతలు సన్మానాలు చేస్తున్నారు. టీడీపీ హయాంలో ఎస్సీ సబ్ ప్లాన్ కోసం 40 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసాం. దళిత వాడల్లో సిసి రోడ్లు వేసాం. నేను పంచాయతీ రాజ్ మంత్రిగా ఉన్నప్పుడు సిసి రోడ్లు, డ్రైనేజ్, ఇలా అన్ని అభివృద్ధి కార్యక్రమాలు దళిత కాలనీల నుండే ప్రారంభించాలి అని నిర్ణయం తీసుకున్నా. అంబేద్కర్ గారి పేరుతో విదేశీ విద్య పథకం తీసుకొచ్చి దళిత యువత ఉన్నత విద్య చదువుకి సాయం అందించాం. కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇచ్చి స్వయం ఉపాధి కల్పించాం. 2.70 లక్షల మంది దళితులకు స్వయం ఉపాధి కల్పించాం. ఇన్నోవాలు, జేసిబిలు, వ్యాపారాలు చేసుకోవడానికి రుణాలు అందించాం.

## జగన్ పాలనలో నష్టపోయింది దళితులే!

జగన్ పాలనలో అత్యధికంగా నష్ట పోయింది దళితులు. విదేశీ విద్య లాంటి పథకాలను రద్దు చేసాడు. లోకేష్ దళితులను అవమానించాడు అంటూ ఫేక్ వీడియో తయారు చేశారు. నేను సవాల్ చేస్తే పారిపోయాడు. జగన్ ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల్లో, ఎస్సీ కాలనీల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు చేస్తాం. ప్రతి గ్రామంలో కుళాయి ద్వారా సురక్షిత తాగునీరు అందిస్తాం. విదేశీ విద్య పథకాన్ని అమలు చేస్తాం. వసతి దీవెన, విద్యా దీవెన అనే రెండు పనికిమాలిన కార్యక్రమాలు జగన్ తీసుకొచ్చాడు. తరతరాలుగా ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని రద్దు చేసి కొత్త విధానం తెచ్చాడు. కొత్త పథకం వలన తల్లిదండ్రులు, విద్యార్థులు ఒత్తిడికి లోనవుతున్నారు. జగన్ ఫీజులు ఇవ్వకపోవడం వలన యాజమాన్యాలు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పాత ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని అమలు చేస్తాం. పీజీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని అమలు చేస్తాం. వన్ టైం సెటిల్మెంట్ చేసి సర్టిఫికేట్లు ఇప్పిస్తాం.

## సిగ్గుంటే ఎమ్మెల్యే రాజీనామా చేయాలి!

శాండ్ శంకర్ కి సిగ్గుంటే రాజీనామా చెయ్యాలి. అమ్మ లాంటి అమరావతి ని చంపేస్తుంటే చప్పట్లు కొట్టాడు. టిడిపి హయాంలో ట్రాక్టర్ ఇసుక రూ.1500... జగన్ హయాంలో ట్రాక్టర్ ఇసుక రూ.5000 వేలు. ఇప్పుడు ఆ డబ్బు ఎవరు తింటున్నారు. ఇసుక లో జగన్ కి రోజు ఆదాయం రూ.3 కోట్లు. టిడిపి హయాంలో సబ్సిడీలో రుణాలు ఇచ్చి జేసిబిలు, ఇన్నోవాలు ఇవ్వడమే కాకుండా పని కూడా కల్పించాం. ఇప్పుడు జగన్ వలన అన్ని ఆగిపోయాయి. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వడమే కాకుండా పని కూడా కల్పిస్తాం. టిడిపి నాయకుల్ని, కార్యకర్తల్ని వేధించడం కోసం మాత్రమే జగన్ ప్రభుత్వం వినియోగిస్తుంది. అందుకే రాష్ట్రంలో శాంతి భద్రతలు లోపించాయి. తప్పిపోయిన చిన్న పాప గురించి పట్టించుకునే వారు లేకపోవడం బాధాకరం. పాపతండ్రి రమేష్ తరపున నేను పోరాడతాను.

## ముఖాముఖిలో దళితులు మాట్లాడుతూ...

గ్రామాల్లో డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు చెయ్యాలి. జగన్ పాలనలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రద్దు చేస్తున్నారు. విదేశీ విద్య పథకం రద్దు చేయడం వలన దళిత విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం అవుతున్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ పథకం అములు కాక సర్టిఫికేట్లు ఇవ్వడం లేదు. జగన్ పాలనలో కార్పొరేషన్ రుణాలు ఇవ్వడం లేదు. టిడిపి హయాం లో సబ్సిడీలో జేసిబీలు, ఇన్నోవాలు ఇచ్చారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత పనులు లేక కిస్తీ కూడా కట్టలేని పరిస్థితి. తన నాలుగేళ్ల చిన్నారి తప్పిపోయి మూడేళ్లు అవుతున్నా, పోలీసులు పట్టించు కోవడం లేదని లోకేష్ ముందు కన్నీరు పెట్టుకున్న దళితుడు రమేష్. ఇసుక రేటు విపరీతంగా పెరిగిపోయాయి. పనులు లేక ఇబ్బందులు పడుతున్నాం. ఇతర రాష్ట్రాల కి వెళ్లి పనులు చేసుకుంటున్నాం. దళితుల్లో నిరుద్యోగ సమస్య ఎక్కువ ఉంది. చదువుకున్నా ఉద్యోగాలు రావడం లేదు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించాలి. జగన్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో భాగంగా దళిత ఉద్యోగులను వేధిస్తుంది జగన్ ప్రభుత్వం. ఉపాధి హామీ పథకంలో పనిచేసే వారిని కూడా తొలగించారు. దళితుల్ని జగన్ ప్రభుత్వం వేధిస్తుంది. అక్రమ కేసులు పెట్టి భవిష్యత్తు లేకుండా చేస్తుంది.

### మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి మాట్లాడుతూ..

దళితులకు టీడీపీ హయాంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసాం. అమరావతి రాజధాని అయితే ఇక్కడ ఎస్సీలు బాగుపడతారు అని అనేక కలలు కన్నాను. ఒక్క ఛాన్స్ ఇస్తే జగన్ ఇప్పుడు దళితులకు నరకం చూపిస్తు న్నాడు. దళితులకు టిడిపి హయాంలో ఇచ్చిన సంక్షేమ కార్య క్రమాలు అన్ని పథకాలు జగన్ రద్దు చేసాడు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు జగన్ పక్కదారి పట్టించాడు. టీడీపీ హయాం లో ఎస్సీ కాలనీలను అభివృద్ధి చేసాం.















# చివరి పొలాలకు నీరు అందడం లేదు:

## గారపాడు గ్రామస్తులు

పెదకూరపాడు నియోజకవర్గం గారపాడు గ్రామస్తులు నారా లోకేష్‌ను కలిసి సమస్యలపై వినతిపత్రం అందించారు. గ్రామంలోని సాగర్ ఆయకట్టు చివరి పొలాలకు నీరు అందడం లేదు. చివరి భూములకు నీరందే విధంగా లిఫ్ట్ ఇరిగేషన్ పైలట్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలి. మురుగునీరు పారేందుకు సైడు కాల్వలు లేవు.గ్రామంలో భూమి లభ్యత ఉంది.. మీ ప్రభుత్వం వచ్చాక నిరుద్యోగు లకు, మహిళలకు ఉపాధి కల్పించేందుకు పరిశ్రమలు ఏర్పాటు చేయండి.ఇంటింటికీ మంచినీరు అందించాలి.

**రైతులకు మేలు చేకూర్చడంలో రాజీపడం**

ప్రతి ఎకరాకు సాగునీరందించాలన్నదే టీడీపీ లక్ష్యం. రైతులకు మేలు చేకూర్చడంలో రాజీపడం.ఐదేళ్లలో టిడిపి పాలనలో సాగునీటి ప్రాజెక్టులకు రూ.68,194 కోట్లు ఖర్చుచేస్తే..వైసీపీ ప్రభుత్వం రూ.22 వేల కోట్లు ఖర్చు చేసింది.సాగర్ ఆయకట్టు చివరి పొలాలకు నీరందించే విధంగా చర్యలు తీసుకుంటాం. ప్యాలెస్ లపై శ్రద్ధ..గ్రామాభివృద్ధిపై సైకో జగన్ పెట్టలేదు.టీడీపీ వచ్చిన వెంటనే గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపడతాం. ఇంటింటికీ మంచినీటి కోసం కేంద్రం నిధులు ఇచ్చినా వినియోగించుకోలేని దద్దమ్మ సీఎం జగన్. చంద్రబాబు మళ్లీ సీఎం అయ్యాక ఇంటింటికీ వాటర్ గ్రిడ్ ద్వారా మంచినీరు అందిస్తాం. ప్యాక్షన్ పాలకులకు రక్తం పారించడం తెలుసు..విజనరీ లీడర్ కు ఉద్యోగాలివ్వడమే తెలుసు.ఐదేళ్లలో 40 వేల పరిశ్రమల ద్వారా 6 లక్షల ఉద్యోగాలిచ్చాం. పల్నాడుకు పరిశ్రమలు తెచ్చి యువతకు ఉద్యోగాలిస్తాం.



# ముస్లింలపై దాడులు:

## ముస్లిం సామాజికవర్గీయులు

పెదకూరపాడు నియోజకవర్గ ముస్లింలు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.రాష్ట్రంలో ముస్లింలపై దాడులు జరుగుతున్నాయి. మీ ప్రభుత్వం వచ్చాక అరికట్టాలి. ఎస్సీల మాదిరిగా ముస్లింలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలి.ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేసి రూ.10 లక్షల వరకూ సబ్సిడీ రుణాలివ్వాలి. ముస్లింలకు సబ్ ప్లాన్ నిధులను ముస్లింలకు మాత్రమే ఖర్చుచేయాలి. నామినేటెడ్ పదవుల్లో దామాషా ప్రకారం రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి. చదువు మధ్యలోనే నిలిపేసిన పేద ముస్లిం విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ద్వారా ఉపాధి కల్పించాలి.వక్ఫ్ బోర్డు ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నాయి..వాటిని రక్షించాలి.మదరసాలో అరబ్బీ చదువుకుని ఆఫీస్, ఆలిమ్ కోర్సులు అయిన వారికి ప్రభుత్వ ఉర్దూ టీచర్లుగా ఉద్యోగాలు కల్పించాలి. యూనిఫామ్ కోడ్ గురించి ఆలోచించి తగు నిర్ణయం తీసుకోవాలి.దుల్హన్ పథకానికి టీడీపీ ప్రభుత్వం రూ.50 వేలు ఇస్తే..ఈ ప్రభుత్వం లక్ష ఇస్తామని చెప్పింది. కానీ ఆంక్షలు విధించడం వల్ల పేద ముస్లింలకు అందడంలేదు. ముస్లింలపై నమోదైన అక్రమ కేసులు మాఫీ చేయాలి.

**దాడులు అరికడతాం, రాజకీయంగా మరింత ప్రాధాన్యత కల్పిస్తాం**

ఎన్నికల సమయంలో ఓట్లకోసం కల్లబొల్లి కబుర్లుచెప్పి అధికారంలోకి వచ్చాక ముస్లింల సంక్షేమాన్ని జగన్ గాలికొదిలేశారు.

గత నాలుగేళ్లుగా వైసిపి ప్రభుత్వం ముస్లింలను ఊచకోత కోస్తోంది.అబ్దుల్ సలాం, మిస్బా ఆత్మహత్యల్లో ప్రమేయమున్న వైసిపి నాయకులపై ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదు.ఎమ్మిగనూరులో హాజీరాబీపై అత్యాచారానికి పాల్పడ్డ నిందితున్ని ప్రభుత్వం కాపాడుతోంది.నర్సరావుపేటలో మసీదు ఆస్తుల రక్షణ కోసం పోరాడిన ఇబ్రహీంను దారుణంగా నరికి చంపారు.పిన్నెల్లి గ్రామంలో 100 ముస్లిం కుటుంబాలను గ్రామ బహిష్కరణ చేస్తే, ఈ ముఖ్యమంత్రి కనీసం ఖండించలేదు.

ఇస్లామిక్ బ్యాంక్ బ్యాంకు ఏర్పాటు చేస్తానన్న జగన్ మాట తప్పి మడమ తిప్పారు.రాష్ట్రంలో వేలకోట్ల విలువైన వక్ఫ్ బోర్డు ఆస్తులను వైసిపినేతలు అన్యాక్రాంతం చేశారు. టీడీపీ వచ్చిన మొదటి యేడాదిలోనే ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేసి, సబ్సిడీ రుణాలు అందిస్తాం. దాడులు అరికడతాం. భవిష్యత్తులో ముస్లింలకు రాజకీయంగా ప్రాధాన్యతను మరింత పెంచుతాం.ముస్లింల మనోభావాలను దెబ్బతీసే ఏ చర్యలనూ టిడిపి సమర్థించబోదు.దుల్హన్ పథకంపై జగన్ ప్రభుత్వం విధించిన ఆంక్షను ఎత్తేసి పేద ముస్లింలందరికీ అవకాశం కల్పిస్తాం. ముస్లింలపై ఈ ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసులన్నీ మాఫీ చేస్తాం.

# కల్తీ విత్తనాల మాఫియా దాడి చేస్తోంది:

## పెదకూరపాడు రైతులు

పెదకూరపాడు జంక్షన్‌లో రైతులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.కల్తీ విత్తనాలు, కల్తీ పురుగుమందుల మాఫియా రైతులపై దాడి చేస్తోంది.కృష్ణానది పక్కనే ప్రవహిస్తున్నా మండలంలోని 20 గ్రామాల్లో 15 గ్రామాలకు సాగర్ కాల్వ చివరి భూములకు నీరందడం లేదు. వర్షం పడితే పొలాలకు వెళ్లే రోడ్లు అధ్వాన్నంగా మారుతున్నాయి. గత ప్రభుత్వం రైతులకు ఇచ్చిన సబ్సిడీలు పూర్తిగా తొలగించింది.

యంత్రాలు, టార్పాలిన్ పట్టలు, మైక్రో ఇరిగేషన్ ను పూర్తిగా రద్దు చేయడంతో సొంత డబ్బులు చెల్లించి కొనుగోలు చేస్తున్నాం. వాణిజ్య పంటలైన పత్తి, మిర్చికి ధరలు ఉండటం లేదు.మండలంలో కోల్డ్ స్టోరేజీ, సాధారణ గిడ్డంగి ఉంటే రైతులకు మేలు జరుగుతుంది.

**మాఫియాపై ఉక్కుపాదం మోపుతాం**

జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోనే కల్తీవిత్తనాలు, ఎరువుల మాఫియా పేట్రేగిపోతోంది.లక్షల్లో పెట్టుబడి పెట్టిన రైతులు నకిలీ విత్తనాల కారణంగా తీవ్రంగా దెబ్బతింటున్నారు.జగన్ ప్రభుత్వ చర్యల కారణంగా దేశం మొత్తమ్మీద ఏపి రైతులు అప్పుల్లో మొదటిస్థానంలో ఉన్నారు.రాష్ట్రం కౌలు రైతుల ఆత్మహత్యల్లో 2వ స్థానం, రైతుల ఆత్మహత్యల్లో 3వ స్థానంలో ఉంది. టీడీపీ అధికారంలోకి వచ్చాక కల్తీ విత్తనాలు మాఫియాపై ఉక్కుపాదం మోపుతాం.ఏపి సీడ్స్ ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సరఫరాచేస్తాం.గత ప్రభుత్వంలో రైతులకు అమలుచేసిన రాయితీలన్నీ పునరుద్ధరిస్తాం.కోల్డ్ స్టోరేజీల నిర్మాణానికి సబ్సిడీలు అందజేసి ప్రోత్సహిస్తాం.

# పోలీసులు కేసులు పెట్టి వేధిస్తున్నారు:

## పొడపాడు వైసిపి బాధితులు

పెదకూరపాడు నియోజకవర్గం పొడపాడులో వైసిపి బాధితులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గ్రామంలోని 170 ముస్లిం కుటుంబాలు, బీసీలు టీడీపీలో ఉన్నారు. గత ఎన్నికల సమయంలో 3 కుటుంబాలు వైసీపీలోకి వెళ్లాయి.పంచాయతీ ఎన్నికల్లో టీడీపీ బలపరిచిన రూపాలక్ష్మికి వ్యతిరేకంగా మా ముస్లిం కుటుంబాల నుండి ఒకరిని వైసీపీ వాళ్లు పోటీకి దింపారు. దీంతో ఏకగ్రీవం కావాల్సిన పంచాయతీ పోటీకి తీసుకొచ్చి పోలీసులతో మాపై దౌర్జన్యం చేయించారు. ముస్లిం కుటుంబాలకు చెందిన షేక్.చిన మస్తాన్, మాజీ సర్పంచ్ మస్తాన్ వలిలను పోలీసులు అరెస్టు చేసి 3 రోజులు స్టేషన్లో నిర్బంధించారు. ఏజెంట్లుగా నిలబడిన వారిపై బైండోవర్ కేసులు బనాయించారు. వైసీపీ అరాచకాలకు ఎదురొడ్డి సర్పంచ్ అభ్యర్థిని గెలిపించుకున్నాం.ఓటమిని తట్టుకోలేక వైసీపీలో చేరిన కుటుంబాలను మేము వెలివేసినట్లుగా సాక్షిపత్రికలో తప్పుడు రాతలు రాయించారు.దీంతో స్థానిక ఎమ్మెల్యే, గ్రామ నాయకుల ఒత్తిడితో పోలీసులు కేసులు పెట్టి వేధిస్తున్నారు. మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేయించి, మాపై కేసులు బనాయించారు.మీరు అధికారంలోకి వచ్చాక వైసిపి నేతల దౌర్జన్యాలనుంచి మాకు విముక్తి కల్పించండి.

**తప్పుడు కేసులతో వేధించిన వారిని వదిలిపెట్టబోం**

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పాలనలో ముస్లింలు, బలహీనవర్గాలపై దాడులు, హత్యలు పెరిగిపోయాయి.వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 26 వేల మంది బీసీలపై ఈ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించింది.పిన్నెల్లి గ్రామంలో 100 ముస్లిం కుటుంబాలను వైసీపీ నేతలు గ్రామ బహిష్కరణ చేశారు. నర్సరావుపేటలో ఇబ్రహీం లాంటి ముస్లింలను నడిరోడ్డుమీదే చంపారు. 26 మంది బీసీలను హత్య చేశారు.ఎన్నికల్లో లొంగలేదని బీసీలు, ముస్లింలను తప్పుడు కేసులతో వేధించిన వారిని వదిలిపెట్టబోం.తప్పుడు కేసులు బనాయించిన పోలీసులపై విచారణ జరిపి, ఉద్యోగాలనుంచి డిస్మిస్ చేస్తాం.టిడిపి కేడర్ పై వేధింపులకు పాల్పడుతున్న వైసిపి కుక్కలకు గుణపాఠం చెప్పి తీరుతాం.





# చట్ట సభలు ఎటుపోతున్నాయి?

- నిరంతరం దిగజారుతున్న పనిదినాలు
- 120 నుండి 65కు తగ్గిన వార్షిక పార్లమెంట్ పనిదినాలు
- కేరళ సభ పనిదినాలు -48, హిమాచల్-31, ఆంధ్ర-15
- గందరగోళాలతో సభా సమయం వృథా
- చర్చలు లేకుండానే బిల్లుల ఆమోదం
- పసలేని ప్రసంగాలు, పరస్పర రాజకీయ ఆరోపణలు
- పెద్ద సంఖ్యలో సభ్యుల గైర్హాజరు


టీడీపీ ప్రభుత్వ హయాంలో శాసన సభ పోడియంపై ఎక్కి స్పీకర్ కోడెలను చుట్టుముట్టి ప్లకార్డులు ప్రదర్శిస్తున్న అప్పటి ప్రతిపక్ష వైసీపీ ఎమ్మెల్యేలు

దేశ వ్యాప్తంగా చట్టసభల్లో జరుగుతున్నదేమిటి?.. అవి ఎటుపోతున్నాయి?.. అలనాటి ప్రమాణాలు ఏమయ్యాయి?.. సర్వత్రా ఈ ప్రశ్నలతో ప్రజాస్వామ్య ప్రేమికులు ఆందోళన వెలిబుచ్చుతున్నారు. ఇలా ఎందుకు జరుగుతోంది?

దేశ సర్వోన్నత చట్టసభ పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు శుక్రవారంనాడు ముగిశాయి. షెడ్యూల్ ప్రకారం 17 పని దినాల్లో ఉభయ సభలు 102 గంటల పాటు పనిచేయాల్సివుంది. అయితే.. లోక్ సభ 50 గంటలు కూడా పనిచేయలేదు. ఈ కొద్ది పని సమయంలో సభ 23 బిల్లులకు ఆమోదం తెలిపింది. లోక్ సభ బిజినెస్ షెడ్యూల్ ప్రకారం ఈ సమావేశాల్లో ప్రభుత్వ ప్రతిపాదిత బిల్లులను చర్చించటానికి దాదాపు 55గంటల సమయం లభిస్తుంది. సభ పూర్తి సమయం సాఫీగా సాగివుంటే.. ఒక్కో బిల్లు చర్చించటానికి రెండు గంటలకు పైగా సమయం లభించివుండేది. కానీ అలా జరగలేదు. సమావేశాలు కొనసాగినంతకాలం ప్రతిరోజు గందరగోళం నెలకొంది. కనుక వాస్తవంగా బిల్లులను చర్చించి ఆమోదించడానికి అతి తక్కువ సమయం లభించింది. ఈవిధంగా తగు చర్చలు లేకుండా పార్లమెంటు బిల్లులను ఆమోదించడంపై దేశ ప్రజలు ఆందోళన వ్యక్తం చేయటమేకాక.. దేశ సర్వోన్నత న్యాయస్థానం కూడా ఒక సందర్భంలో అభ్యంతరం వ్యక్తం చేసింది. పార్లమెంటే ఈ దుస్థితిలో ఉంటే.. రాష్ట్రాల చట్టసభల్లో పరిస్థితులు మరీ దారుణం.

## తగ్గిపోతున్న పనిదినాలు

పార్లమెంటు :

స్వాతంత్ర్యం వచ్చిన తొలి నాళ్లలో ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ హయాంలో పార్లమెంటు ప్రతి సంవత్సరం 110 నుండి 120 రోజులు పనిచేసింది. ఇందిరా గాంధీ హయాంలో అవి 80 నుండి 100 రోజులకు పడిపోయి.. తదనంతరం క్రమేపి తగ్గుతూ నేడు పార్లమెంటు సంవత్సరానికి 65 రోజులు మాత్రమే సమావేశం అవుతోంది.

పార్లమెంట్ ఉభయసభల ఉత్పాదకత (నిర్దేశిత సమయంలో పనిచేసిన కాలం) కూడా క్షీణిస్తూ వస్తోంది. మొదట్లో వంద శాతంకు పైగా ఉండే ఉత్పాదకత నేడు బాగా తగ్గిపోయింది.

లోక్ సభలో అధికార పార్టీకి తగు మెజార్టీ ఉంటుంది కాబట్టి దీని ఉత్పాదకత రాజ్యసభ కంటే మెరుగ్గా ఉంటోంది. గత 40ఏళ్లుగా రాజ్యసభలో అధికార పార్టీకి మెజార్టీ లేనందున ఈ సభలో ఎక్కువ కాలం ఉద్రిక్తతలతో కూడిన వాతావరణంలో తరచు వాయిదాలతో ఉత్పాదకత 65 శాతానికి పడిపోయింది. శుక్రవారంనాడు ముగిసిన వర్షాకాల సమావేశాల్లో లోక్ సభ ఉత్పాదకత కేవలం 45 శాతం. ఇది గత ఐదేళ్లలో అత్యంత తక్కువ. దీర్ఘకాలం తరువాత మొదటిసారి రాజ్యసభ 63 శాతం ఉత్పాదకతతో లోక్ సభ కంటే మెరుగనిపించుకుంది.

## రాష్ట్రాల్లో పరిస్థితి

2022లో దేశంలోని 28రాష్ట్రాలు సగటున కేవలం 21 రోజులపాటే సమావేశమయ్యాయి. వీటిలో అధికంగా కర్నాటక 45 రోజులు, పశ్చిమ బెంగాల్-42, కేరళ 41 రోజులపాటు పనిచేసి ముందంజలో ఉన్నాయి. పలు రాష్ట్రాల కంటే ఎక్కువ జనాభా కలిగిన ఆంధ్రప్రదేశ్ 2022లో కేవలం 17రోజులే పనిచేసిందంటే రాష్ట్రంలో ప్రజాస్వామ్యం పరిస్థితి ఏమిటో అర్థమౌతోంది. జగన్‌రెడ్డి పాలనలో మొదటి 4 సంవత్సరాల్లో రాష్ట్ర శాసనసభ 62రోజులే సమావేశమైంది. అంటే.. సగటున సంవత్సరానికి 15 రోజులు మాత్రమే.

2021లో కేరళ 61 రోజులు, ఒడిషా -43, చిన్న రాష్ట్రమైన హిమాచల్ ప్రదేశ్ 31 రోజులు పనిచేయగా, పెద్ద రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ కేవలం 8 రోజులు మాత్రమే సమావేశమైంది.

ఇలా తగ్గిన పనిదినాల్లో 61శాతం బడ్జెట్ సమావేశాల్లో జరుగుతున్నాయంటే తక్కిన కాలం చట్టసభలు నామమాత్రంగా మాత్రమే పనిచేస్తున్నట్లు స్పష్టమౌతోంది. 2022లో వివిధ చట్టసభల్లో ప్రవేశపెట్టబడిన 322 బిల్లులలో 56 శాతం అదే రోజున ఆమోదం పొందాయంటే.. చట్టాలు ఎంత హడావిడిగా తయారవుతున్నాయో తెలుస్తోంది. అంతకుముందు సంవత్సరం దీని శాతం 41ఉండగా పరిస్థితి దిగజారుతున్న వైనం స్పష్టమౌతోంది.

ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌రెడ్డి మొదటి నాలుగేళ్ల పాలనలో శాసనసభ 62రోజులు పనిచేయగా, తగు చర్చలు జరపకుండా 154 బిల్లులు ఆమోదం పొందాయి. ప్రతిపక్ష సభ్యులను మూకుమ్మడిగా పలుసార్లు సభ నుంచి సస్పెండ్ చేసి ఎటువంటి చర్చ లేకుండా బిల్లులను ఆమోదింపచేసుకోవటం తరచుగా జరుగుతోంది. ఈ వైఖరి ప్రజాస్వామ్య స్ఫూర్తికి.. ప్రజల ఆశలు, ఆశయాలకు తీవ్ర విఘాతం కలిగిస్తోంది.

రాజ్యాంగ పనితీరును సమీక్షించటానికి 2002లో జస్టిస్ వెంకటచెల్లయ్య నాయకత్వంలో ఏర్పాటు చేయబడిన ఉన్నత స్థాయి కమిటీ 70కంటే తక్కువ శాసనసభ్యులు కలిగిన చట్టసభలు సంవత్సరానికి కనీసం 50 రోజులు పనిచేయాలని.. అంతకంటే ఎక్కువ సభ్యత్వం ఉన్న సభలు కనీసం 90 రోజులు పనిచేయాలని అభిప్రాయపడింది.

175 మంది సభ్యులు కలిగిన ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ సగటున 15 రోజులు మాత్రమే సమావేశమౌతోందంటే ఆదర్శానికి, వాస్తవానికి మధ్య ఎంత తేడా ఉందో తెలుస్తోంది.

## ఇలా ఎందుకు జరుగుతోంది?

శుక్రవారంనాడు ముగిసిన పార్లమెంటు సమావేశాల్లో మణిపూర్ సమస్య ఉభయ సభలను కుదిపివేసి నిరంతరం సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించింది. మూడు నెలలకు పైగా కొనసాగుతున్న మణిపూర్ అల్లర్లపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పందించి సమాధానం చెప్పాలన్న విపక్షాల కోరికను ప్రభుత్వం అంగీకరించకపోవటం ఉభయసభల్లో ప్రతిష్టంభనకు దారితీసింది. గతంలో కూడా పలుమార్లు ఇదే జరిగింది.

ఎంతో తీవ్రతరమైన మణిపూర్ సమస్యపై ప్రధాని సకాలంలో స్పందించివుంటే ఈ సమస్య ఏర్పడి ఉండేది కాదని పరిశీలకుల అభిప్రాయం. ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రానికి సంబంధించిన సమస్యపై కేంద్ర ప్రభుత్వం అంత మొండి వైఖరి పాటించటం సబబు కాదని వారి భావన.

పార్లమెంటులో ఏదైనా విషయంపై ప్రతిష్టంభన ఏర్పడినప్పుడు అధికార, ప్రతిపక్ష పార్టీలు చర్చించుకుని మధ్యే మార్గాన్ని పరిష్కారంగా చూపే సాంప్రదాయం గత కొన్ని సంవత్సరాలుగా కనుమరుగవటం పార్లమెంటు పనితీరును ప్రభావితం చేస్తోంది.

రాష్ట్రాల చట్ట సభల్లో అటువంటి ప్రతిష్టంభనలు మరీ తరచుగా ఎదురౌతూ సభల పనితీరును తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. సభలు రాజకీయ పోరాట వేదికలుగా మారుతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. రాష్ట్రాల చట్ట సభల అధ్యక్షులు మరీ పక్షపాతంగా వ్యవహరిస్తూ ప్రతిపక్ష సభ్యులకు తగిన అవకాశాలు కల్పించకపోవటం అగ్నికి ఆజ్యం పోసినట్లు అవుతోంది.

చట్టసభల్లో సభ్యుల ప్రసంగాలు అసంబద్ధ విషయాలతో పేలవంగా, ఎక్కువగా రాజకీయ ఫక్కీలో ఉండటంతో చర్చల నాణ్యత దిగజారుతోంది. సమావేశాల్లో అతితక్కువ సంఖ్యలో సభ్యులు హాజరు కావటం ఆందోళనకర విషయం.

## పరిష్కారం ఏమిటి?

రాజకీయ శాస్త్రజ్ఞులు, ప్రజాస్వామ్య ప్రేమికులు, చట్టసభల్లో దీర్ఘకాలం పని చేసిన అధికారులు ప్రస్తుత ఆందోళనకర పరిస్థితిని మెరుగుపరచటానికి చేస్తున్న సూచనలు:

1. చట్టసభల అధ్యక్షులు రాజకీయా లకు అతీతంగా ఇరుపక్షాలవారికి తగు అవకాశాలు కల్పించటం
2. అధికార పక్షంవారు ప్రతిపక్షాలను రాజకీయంగా టార్గెట్ చేయకుండా వారి డిమాండ్లను వీలైనంత మేరకు సభా కార్యక్రమాల అజెండాల్లో పొందుపరచటం
3. ప్రతిపక్షాలవారు సభను పనిచేయనీయకపోవటమే ఉత్తమ పోరాట మార్గమని భావించకుండా సభా నియమాలకు లోబడి తమ గళం విప్పటం
4. ఇరుపక్షాలవారు చట్టసభలను రాజకీయ వేదికలుగా పరిగణించకుండా ప్రజాస్వామ్యంలో అంతిమ అధినేతలైన ప్రజల ఆశలు, ఆశయాల మేరకు వారి సమస్యల పరిష్కారానికి, తగు చట్టాలు చేయటానికి ప్రాధాన్యతనివ్వటం
5. చట్టసభల్లో గందరగోళం నెలకొన్నప్పుడు బిల్లులను చర్చలకు చేపట్టకుండా.. తగు చర్చలు జరిగిన తరువాతనే బిల్లులపై తుది నిర్ణయం తీసుకోవటం
6. సభల్లో బిల్లులను ప్రవేశపెట్టిన రోజుననే కాకుండా సభ్యులకు తగు సమయమిచ్చి చర్చ చేపట్టటం
7. ప్రతి చట్టసభ సంవత్సరానికి సమావేశం అవ్వాల్సిన కనిష్ట దినాలను నిర్ణయించుకుని ఆ మేరకు సమావేశమవటం
8. ప్రతి సంవత్సరం సభలు సమావేశమయ్యే క్యాలెండర్‌ను ముందుగానే ప్రకటించి.. సమావేశాలపై రాజకీయ ప్రభావం లేకుండా చూడటం
9. సభా నియమాలను రాజీలేకుండా అమలు చేసి అభ్యంతరకరంగా ప్రవర్తించే సభ్యులపై తగు క్రమశిక్షణా చర్యలు చేపట్టటం
10. చర్చల్లో పాల్గొనే సభ్యులు విషయానికి సంబంధించి తగు హోంవర్క్ చేసి పటిష్టమైన వాదనలు వినిపించి సమ య పాలన కూడా పాటించాలి.

# ఉగాది వరకూ ఎందుకు.. ఇప్పుడే ఎన్నికలు పెట్టండి

- రాబోయే ఎన్నికల్లో బొత్సను చీపురుపల్లిలో ఓడిస్తాం
- మీ కుటుంబ సభ్యులు సహా 50 మంది మాతో టచ్‌లో ఉన్నారు
- టీడీపీ, జనసేన ఉండవన్న బొత్సకు బొండా కౌంటర్

విజయవాడ: వచ్చే ఉగాది నాటికి టీడీపీ, జనసేన పార్టీలు ఉండవని, ఉంటే తాను గుండు కొట్టించుకుంటానని సవాల్ చేసిన మంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యలపై తెలుగుదేశంపార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వర రావు స్పందించారు. శనివారం ఆయన విలే కరుతో మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో చీపురుపల్లిలో బొత్సను, విజయనగరం జిల్లాలో ఆయన తమ్ముళ్ళు, కుటుంబ సభ్యు లను ఓడిస్తామని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ నుండి బొత్స కుటుంబసభ్యులు సహా యాభై మంది ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని కూడా ఆయన అన్నారు. వైసీపీకి అంత నమ్మకం ఉంటే ఉగాది వరకు కాద ని, ఇప్పుడే ఎన్నికలు పెట్టాలని సవాల్ చేశారు. రెండు పార్టీలు ఉండవు అంటే రెండు పార్టీల నాయకులపై మీరు ఏమన్నా కుట్ర చేశారా అని బొండా అనుమానం వ్యక్తం చేశారు. 40 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన టీడీపీ, 10 సంవత్సరాల జనసేన... ఈ రెండు పార్టీలు ఉండవు అంటే అర్థం ఏమిటో బొత్స సత్యనారా యణ తెలియజేయాలన్నారు. బాబాయిని గొడ్డలితో చంపి గుండెపోటు అని చెప్పినట్లుగా ఏమన్నా ప్లాన్ చేశారా అని ప్రశ్నించారు. రేపు 2024 లో వచ్చే ఎన్నికల ఫలితాలు చూసి మీరు గుండు చేయించుకోవడం కాదు బొత్స సత్తిబాబు



అనే వ్యక్తి విజయనగరంలో ఉరేసుకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. రాష్ట్రంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై పోరుబాట పది రోజులు రాయలసీమ నుంచి శ్రీకాకుళం దాకా, అలాగే మరోవైపు 2400 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న నారా లోకేష్‌బాబు యువగళంలో ఏ ఊరికి వెళ్తే ఆ ఊరిలో లక్షల మంది ప్రజలు స్వాగతం పలకడం చూసి వైసీపీ వెన్నులో వణుకు పుడుతోందన్నారు. రాబోయే ఎన్నికల్లో కనీసం సింగిల్ డిజిట్ కే పరిమితం అవుతాము అని తెలిసి భయం పట్టుకుందన్నారు. ప్రశాంత్ కిషోర్ ఇచ్చిన సర్వేలో కూడా అదే స్పష్టంగా ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జనసేన కలిసి వెళితే వైసీపీకి డిపాజిట్లు కూడా రావని తెలుసునన్నారు. తెలుగుదేశం పార్టీ విడిగా పోటీ చేసినా 140 నుంచి 150 సీట్లు ఖాయమని ప్రశాంత్ కిషోర్ ఇచ్చిన సర్వే రిపోర్టులో ఉందని, దానిని చూసిన తర్వాత జగన్మోహన్ రెడ్డి ఎక్కడికి అక్కడ చంద్రబాబునాయుడి యాత్రల మీద దాడులు చేయిస్తున్నారన్నారు. అంగళ్లు, పుంగనూరు ఘటనల్లో తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చేపట్టిన వారాహి యాత్రకి లక్షల మంది జనం రావడం చూసి ప్రజలు చేయి జారిపోతున్నారని వైసీపీ నాయకులకు అర్థమయ్యే మొన్నటి వరకు వై నాట్ 175 అన్న జగన్మోహన్ రెడ్డి నేడు నా తప్పులు ఏమన్నా ఉంటే క్షమించండి.. నా పొరపాట్లు ఏమైనా ఉంటే మన్నించండి అని కాళ్ల బేరానికి దిగారన్నారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, ఎరుబోతు రమణారావు, సింగం వెంకన్న, దాసరి కనకారావు తదితరులు పాల్గొన్నారు.



కుర్చీ లేక జగన్ పక్కన కిందనే కూర్చున్న
ఎస్సీ మంత్రి పినిపే విశ్వరూప్



సామంత రాజు వైవీ సుబ్బారెడ్డి కాళ్లకు మొక్కుతున్న
ఎస్సీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి



వైవీ సుబ్బారెడ్డి ముందు మోకరిల్లిన
బీసీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ

# జగన్ పాలనలో సామాజిక న్యాయం కరువు

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పక్కన కూర్చోవడానికి కూడా చోటివ్వరు
- అధికారాలు, నిధులు ఉన్న పదవులన్నీ రెడ్లకు.. నామమాత్రపు పదవులు బడుగులకు
- ముఖ్యమంత్రి తీరును ఎండగట్టిన టీడీపీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ

అమరావతి: జగన్‌రెడ్డి ప్రభుత్వంలో సామాజిక న్యాయం ఏ కోశానా లేదని టీడీపీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ విమర్శించారు. జగన్ పాలనలో సామాజిక న్యాయం డొల్లగా మారిందన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో శనివారం రఫీ విలేకరులతో మాట్లాడుతూ జగన్ రెడ్డి ఇటీవల ప్రభుత్వ కార్యక్రమాల సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో తాను మాత్రమే సామాజిక న్యాయం చేస్తున్నట్లుగా, ఇంకెవరూ చేయనట్లుగా మాట్లాడుతున్నారన్నారు... దీని అర్థం ఇంతకు ముందు ఎవరూ సామాజిక న్యాయం చేయనట్లా అని అభ్యంతరం వ్యక్తంచేశారు. తాను పేదల పక్షపాతి అని జగన్ తెగ చెప్పుకుంటుంటారు. వాస్తవానికి అయన పేదల పక్షపాతి కాదు.. పేదల విరోధి. పేదల తరపున పోరాటం చేస్తున్నట్లు చెప్పుకుంటుంటారు. నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నామైనార్టీలు అని మట్లాడుతుంటారు. పదవుల పంపకం వచ్చినప్పుడు వారిని పట్టించుకోరు. ఇటీవల జగన్ పాల్గొన్న అమలాపురం సభలో మంత్రి విశ్వరూప్‌కు తీరని అవమానం జరిగింది. వేదికపై కుర్చీ వేయకుండా ఒక దళిత మంత్రిని కింద కూర్చోబెట్టడమేనా సామాజిక న్యాయమంటే అని సయ్యద్ రఫీ ప్రశ్నించారు. ఆయన దళితుడు కాబట్టే జగన్ పట్టించుకోలేదు. అదే తన కులస్థుడైవుంటే జగన్ మరో కుర్చీ తెప్పించి కూర్చోబెట్టేవారు. గతంలో మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్ అనే బీసీ మంత్రి... వైవీ సుబ్బారెడ్డి ముందు మోకరిల్లి కూర్చున్నారు. అదే విధంగా గతంలో తిరుమలలో జరిగిన ఓ కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిగతా సాధారణ నాయకులందరూ వేదికపై కుర్చీల్లో కూర్చొని ఉంటే.. అక్కడ దళితుడైన ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి మాత్రం చేతులు కట్టుకొని వెనుక నిలబడాల్సి వచ్చింది. ఆయనకు కనీసం కుర్చీ కూడా వెయ్యలేదని రఫీ గుర్తుచేశారు. ఇటీవల గుంటూరు జిల్లాలో జరిగిన ఒక కార్యక్రమంలో రాజకీయ నాయకులందరూ కూర్చొని కలెక్టర్‌ను నిల్చోబెట్టారు. అయన ఎస్సీ కాబట్టే ఆయనకు కూర్చునే అవకాశం ఇవ్వలేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు మీ పక్కన కూర్చోవడానికి కూడా చోటు ఇవ్వని మీరు సామాజిక న్యాయం గురించి గొప్పగా మాట్లాడుతారా అని రఫీ ప్రశ్నించారు. ప్రస్తుతం ఒక కులం మాత్రమే ప్రభుత్వాన్ని నడిపిస్తోందని ప్రజలు అనుకుంటున్నారు. రాష్ట్రంలో దాదాపు వెయ్యి పదవులు రెడ్లకి ఇచ్చారు. చీఫ్ సెక్రటరీ, డీజీపీ, టీటీడీ ఛైర్మన్, టీటీడీ ఈఓ, తుడా ఛైర్మన్, విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్‌లు, ఆర్టీసీ ఛైర్మన్, సలహాదారులు, సామంతరాజులు అంతా రెడ్లే. అధికారాలు, నిధులు ఉన్న పదవులన్నీ రెడ్లకు ఇచ్చుకుని, బడుగులకు మాత్రం నామ మాత్రమైన పదవులు ఇచ్చారు. బీసీలకు పేరుకు 56 కార్పొరేషన్లు ఇచ్చారు. కూర్చోవడానికి కుర్చీలు, లైట్లు, ఫ్యాన్లు, టేబుళ్లు, జీతాలు లేని పదవులు వారికి కట్టబెట్టి ఇదే సామాజిక న్యాయమని ఊదరగొట్టారు. విధులు, నిధులు ఉండే పదవులన్నీ తన సామాజిక వర్గమైన రెడ్లకిచ్చుకున్నారు. రాష్ట్రాన్ని నాలుగు ప్రాంతాలుగా విభజించి నలుగురు రెడ్లకు వాటిని అప్పగించి వారిని సామంతరాజులుగా మార్చి రాష్ట్రాన్ని పాలిస్తున్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి,విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్లకు రాష్ట్రాన్ని అప్పజెప్పారు. వారి ముందు మంత్రులు సైతం అధికారాలు లేక చేతులు కట్టుకుని నిల్చొని ఉంటున్నారు. మంత్రులకే ఇంత



ర్యాలు లేని పరిస్థితి ఉంది. ఒకరి స్థానంలో ఒకరిని మార్చుకుంటూ తన సామాజిక వర్గంతోనే రాష్ట్రాన్ని శాసిస్తున్నారు. ఈ బాధ్యతలు అప్పగించేందుకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల్లో ఎవరూ జగన్‌కు గుర్తుకు రాలేదా? గతంలో ఎన్నికలకు ముందు ఢిల్లీలో ఎన్నికల కమిషనర్ ఆఫీసు వద్ద చంద్రబాబు పాలనలో కమ్మవారిదే రాజ్యం నడుస్తోందని, పదవులన్నీ కమ్మవారికే కట్టబెడుతున్నారని, 37డీఎస్పీ పోస్టులకు 34మంది కమ్మవారికిచ్చారని జగన్‌రెడ్డి ఆరోపించారు. ఇంతకంటే పచ్చి అబద్ధం మరొకటి లేదు. మంత్రివర్గ విస్తరణ జరగకముందు హోం మంత్రిగా ఉన్న సుచరిత కేవలం ఐదుగురు కమ్మవారికి మాత్రమే సీఐల నుంచి డీఎస్పీలుగా ప్రమోషన్లు ఇచ్చారని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. అప్పుడైనా జగన్ కమ్మవారికి క్షమాపణ చెప్పివుంటే బాగుండేది. జగన్ ఇండియన్ పీనల్ కోడ్‌కు బదులు ఈ రాష్ట్రంలో జగన్ పీనల్ కోడ్(జేపీసీ) అమలు జరుపుతున్నారు. సామాజిక న్యాయం అనే మాట జగన్ రెడ్డి పాలనలో మరచిపోవాలి. యూనివర్శిటీలలో వైస్ ఛాన్సలర్లను రెడ్డి సామాజికవర్గం వారినే పెట్టడంతోవారు విద్యార్థుల చదువును గాలికి వదిలేసి.. జగన్, సామంతరాజులైన రెడ్డి నాయకుల పుట్టిన రోజులు జరుపుకుంటూ చదువులను అటకెక్కిస్తున్నారు. విశ్వవిద్యాలయాల్లో చదువు కరువై పీజీ విద్యార్థులు పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోతున్నారు. చంద్రబాబునాయుడు చేసిన అభివృద్ధి పనుల గురించి చెప్పాలంటే మూడు గంటల సమయం కూడా చాలదు. పట్టిసీమ, సెక్రటేరియేట్, పోలవరం, కొన్ని వేల కిలోమీటర్ల రోడ్లు, కియా పరిశ్రమ అన్నీ టీడీపీ వల్ల వచ్చినవే. జగన్ బటన్ మాత్రం గట్టిగా నొక్కుతున్నారే గానీ డబ్బులు మాత్రం పడటంలేదు. డబ్బులు రాలేదని అడిగితే కేసులు పెడతారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ అమ్మఒడి ఇస్తానని చెప్పి ఒకరికే ఇస్తున్నారు. అది కూడా ఒకరికి 13 వేలు, మరొకరికి 9 వేలు, ఇంకొకరికి 5 వేలు.. 4 వేలు ఇస్తున్నారు. కొందరికైతే అసలే ఇవ్వట్లేదు. చంద్రబాబునాయుడికి వయ సయిపోయింది అంటున్నారు.. ప్రధాని మోదీకి కూడా అదే వయసు వుంది...మోదీ వద్దకు వెళ్లి నీవు ముసలివాడవయ్యావు, సరిగా పనిచేయలేక పోతున్నావని జగన్‌రెడ్డి అనగలరా అని రఫీ ప్రశ్నించారు. చంద్రబాబుతో సమానంగా జగన్ పని చేయగలరా అని సూటిగా అడిగారు. సభల్లో రాసిచ్చిన నాలుగు తెలుగు పదాల్ని చూసి కూడా చెప్పలేని జగన్‌కు చంద్రబాబును విమర్శించే అర్హత లేదు. చంద్రబాబు రైతు బజార్లు పెట్టి రైతులకు న్యాయం చేశారు. ఇప్పటికీ ఆ రైతు బజార్లు చంద్రబాబు పుణ్యమా అని బ్రహ్మాండంగా సాగుతున్నాయి. హైదరాబాద్ లో ఐటీని అభివృద్ధి చేశారు. జగన్ చేసిన అభివృద్ధి పనుల్లో రెండింటి గురించైనా చెప్పగలరా అని రఫీ సవాల్ విసిరారు. నాలుగున్నర సంవత్సరాల్లో జగన్ రెడ్డి రూ. 6.50 కోట్లు అప్పు తెచ్చారు. బటన్ నొక్కుడుకు 2 లక్షల 30వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశానని చెప్పారు. మిగతా డబ్బులు ఎక్కడికి వెళ్లాయి.

తాడేపల్లి ప్యాలెస్‌కు వెళ్లాయా అనే అనుమానం ప్రజలకు కలుగుతోంది. సెక్యూరిటీ బాండ్లు తాకట్టు పెట్టి అప్పు తెస్తే గాని ప్రభుత్వం నడవలేని దుస్థితి నేడు రాష్ట్రంలో ఉంది. మంత్రి బొత్స సత్యనారాయణ ఉగాది తరువాత టీడీపీ, జనసేన పార్టీలు ఉండవని, ఒకవేళ ఉంటే గుండు కొట్టించుకుంటానని ప్రకటించారు. అప్పటి వరకు ఎందుకు అక్టోబర్‌లోనే ఎన్నికలు పెట్టమని టీడీపీ డిమాండ్ చేస్తోంది. ఎప్పుడు ఎన్నికలు పెట్టినా జగన్ రెడ్డి సీఎం కుర్చీ వదలి ఇంటికి వెళ్ళటం ఖాయం. 151 సీట్లల్లో 15 సీట్లు కూడా వైసీపీకి రావనే విషయం జగన్ రెడ్డికి తెలిసే వైనాట్ 175 అంటూ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇకనైనా జగన్ రెడ్డి ప్రభుత్వ ధనంతో ఏర్పాటు చేస్తున్న సభల్లో స్కూలు పిల్లల ముందు పెళ్లిళ్లు, కాపురాలు లాంటి మాటలు, చంద్రబాబు, లోకేష్‌పై వ్యక్తిగత విమర్శలు మానుకొని మీ ప్రభుత్వం ఏం చేసిందో ఎన్నికల్లో ఏ వాగ్దానాలిచ్చారో, ఎంతవరకు అమలు చేశారో చెప్పుకోవాలని రఫీ హితవు పలికారు.

## వరద బాధితుల ఆకలి కేకలు

**వినూత్న రీతిలో ఆందోళన వ్యక్తం చేసిన నిమ్మల రామానాయుడు**

పాలకొల్లు (చైతన్యరథం): వరద బాధితులకు ప్రభుత్వం అందించే 2000 రూపాయల పరిహారం.. ఇంకా అందలేదని.. పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు వినూత్న నిరసనకు దిగారు. వరద బాధితుల ఆకలి కేకలు పేరుతో.. యలమంచిలి మండలంలోని కనకాయలంక, పెదలంక గ్రామాల ప్రజలతో కలిసి.. ఖాళీ కంచాలపై గరిటెలతో కొడుతూ నిరసన వ్యక్తం



చేశారు. వరదల సమయంలో ప్రభుత్వం ప్రకటించిన పరిహారం అందలేదంటూ.. ఎవరూ ఫిర్యాదు చేయకూడదని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రికి యలమంచిలి మండలంలోని లంక గ్రామాల్లో నివసించే ప్రజల ఆకలి కేకలు వినిపించడం లేదా అని సీఎం జగన్ను అయన ప్రశ్నించారు. వరద బాధితులకు ప్రకటించిన రూ. 2 వేల పరిహారం ఇంకా అందలేదని చెప్పడానికి మీరు మా ఊరు వస్తారా.. లేక మమ్మల్నే రమ్మంటారా అంటూ సీఎం జగన్ని ఉద్దేశించి ఆయన వ్యాఖ్యానించారు. 15 రోజులపాటు పనులు లేక పస్తులతో ఉంటే వరద సాయం అందించే మానవత్వం లేదా అంటూ సీఎం జగన్ను నిమ్మల ప్రశ్నించారు.

## వంగలపూడి అనిత అక్రమ అరెస్టు

**రోడ్డు పనులు పరిశీలించేందుకు వెళ్తుండగా అడ్డుకున్న పోలీసులు**

అనకాపల్లి (చైత్యనరథం): టీడీపీ మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనితను పాయకరావుపేట పోలీసులు శనివారం అరెస్టు చేశారు. రోడ్డు పనులను పరిశీలించేందుకు వెళుతుండగా ఆమెను అడ్డుకుని పోలీసులు అరెస్ట్ చేశారు. ఎలమంచిలి రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గతంలో టీడీపీ హయాంలో రూ. 6.8 కోట్లు మైక్రో పేట మెయిన్ రోడ్డుకు



కేటాయించడం జరిగిందని, ఇప్పుడు అదే రోడ్డుకు రూ. 1.3 కోట్లతో స్థానిక ఎమ్మెల్యే గొల్ల బాబురావు శంకుస్థాపన చేస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. గొల్ల బాబురావు శంకుస్థాపన చేస్తున్న సమయంలో అటువైపు వెళ్లకూడదంటూ అనితను పోలీసులు అడ్డుకున్నారు. పాయకరావుపేటలో టీడీపీ పార్టీ కార్యాలయానికి వెళ్తున్నామని చెప్పినా వినకుండా అనితను పోలీసులు అరెస్టు చేశారు.

చైతన్యరథం

# గాలి మాటలతో గాలి మేడలు కడుతున్న జగన్!

గాలి మాటలతో గాలి మేడలు కట్టడంలో జగన్ రెడ్డిని మించిన ఘనుడు లేడు.మీ బతుకంతా అబద్దాల బతుకేనా జగన్ రెడ్డి? మీ అబద్దాలు వినలేక విసుగెత్తి మీ సభలకు వచ్చిన జనం పారి పోతున్నవిషయం గ్రహించి నిజాలు చెప్పడం నేర్చుకొంటే మంచిది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురంలో బటన్ నొక్కి మహిళలకు సున్నా వడ్డీ రాయితీ విడుదల కార్యక్రమం అనంతరం సభలో సియం జగన్ రెడ్డి మాట్లాడుతూ తన పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని,ప్రజల జీవన ప్రమాణాలు పెంచానని,పేదరికం తగ్గిందని,మహిళలను ఆధునికంగా, ఆర్థికంగా తీర్చిదిద్దానని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తున్నానని ఇలాంటి అనేక అబద్ధాలు ఎన్నో చెప్పారు. అంతేకాదు 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా వున్నానని చెప్పుకొనే చంద్రబాబు పేరు చెబితే ఏ ఒక్క పథకం అయినా గుర్తుకు వస్తుందా అంటూ మహిళలను ప్రశ్నించారు జగన్ రెడ్డి. అయితే తమ పేరు చెబితే ఏమి గుర్తు వస్తున్నాయో జగన్ రెడ్డిగారు తెలుసుకోవాలి. తమరి పేరు చెబితే ప్రత్యేకంగా ప్రజలకు గొడ్డలి గుర్తుకు వస్తుంది.తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని లక్షకోట్ల ప్రజాధనం దోపిడీ,11 సీబీఐ,6 ఈడీ ఛార్జి షీట్లు,16 నెలలు జైలు గుర్తుకు వస్తాయి. తల్లికి,చెల్లికి వెన్ను పోటు గుర్తుకు వస్తుంది. ఇంకా ఏమి గుర్తుకు వస్తున్నాయో వినండి కుట్రతో కూల్చివేసిన ప్రజావేదిక గుర్తుకు వస్తుంది. చంద్రబాబుకు పేరు వస్తుందన్న అక్కసు,దుర్బుద్ధితో మరణశాసనం రాసిన అమరావతి గుర్తుకు వస్తుంది.నీ చేతకాని తనంతో పాడుపెట్టిన అయిదు కోట్ల ఆంధ్రుల జలదేవాలయం పోలవరం గుర్తుకు వస్తుంది. చంద్రబాబు ఏర్పాటు చేసారు అన్న అక్కసుతో అయిదు రూపాయలకే అన్నార్తుల ఆకలి తీరుస్తున్న అన్నక్యాంటీన్లను రద్దు చేసి పేదల పొట్ట కొట్టిన మీ కురచ బుద్ధి గుర్తుకు వస్తుంది.మీ పేరు చెబితే విద్యుత్తు కోతలు, రాష్ట్రంలో అంధకారం, ప్రజల నడ్డి విరుస్తున్న విద్యుత్తు ఛార్జీలు గుర్తుకు వస్తాయి. వ్యవసాయ సంక్షోభం,రైతు ఆత్మహత్యలు, రైతులు అప్పుల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలో 2 వ స్థానం గుర్తుకు వస్తుంది. మీ పేరు చెబితే పెట్టు దారులు పారిపోవడం, వున్న పరిశ్రమలను పొరుగు రాష్ట్రాలకు తరలించడం గుర్తుకు వస్తుంది. మీ పేరు చెబితే మహిళలపై జరుగుతున్న ఘోరాలు, అఘాయిత్యాలు గుర్తుకు వస్తాయి. మీ పేరు చెబితే యథేచ్ఛగా సహజ వనరులను దోపిడీ చేస్తున్న మాఫియా గుర్తుకు వస్తుంది.తమరి పేరు చెబితే మోకాళ్ళ లోతు గుంటలు పడి చెరువులను తలపిస్తున్న రోడ్లు గుర్తుకు వస్తాయి. విషం, విద్వేషం, విధ్వంసం, ప్రత్యర్థులపై అక్రమకేసులు,గుర్తుకు వస్తాయి. రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చెయ్యడం గుర్తుకు వస్తుంది. తమరి పాలన చూస్తే అఫ్ఘనిస్తాన్ లోఆటవిక రాజ్యాన్ని ఏలుతున్నతాలిబన్ల పాలన గుర్తుకు వస్తుంది. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీల పై దాడులు గుర్తుకు వస్తున్నాయి. పాఠశాల విద్యను నాశనం చెయ్యడం, నవరత్నాలు పేరుతో నవ మోసాలు చేస్తున్నది గుర్తుకు వస్తున్నాయి. ఆర్థిక అరాచకానికి పాల్పడి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చడం గుర్తుకు వస్తుంది.తమరి పేరు చెబితే ఇవన్నీ గుర్తుకు వస్తున్నాయి జగన్ రెడ్డి. మీరు అందంగా పరిపాలిస్తే ఇతరులను విమర్శించే అర్హత ఉంటుంది. రాష్ట్రాన్నిశిథిలం నుండి శిఖరానికి చేర్చిన చంద్రబాబుపై విమర్శలు చేసి జగన్ తన కురచ బుద్ధిని బయట పెట్టుకొన్నారు.

అట్లాగే తెలుగుదేశం ప్రభుత్వానికి,వైసిపి ప్రభుత్వానికి తేడా గమనించాలని అమలాపురం సభలో ప్రజలను కోరారు జగన్.కానీ తెలుగుదేశం ప్రభుత్వానికి-జగన్ ప్రభుత్వానికి తేడా భూమికి- ఆకాశానికి ఉన్నంత తేడా వుందని జగన్ రెడ్డి తెలుసుకోవాలి. కుటిల రాజకీయాలకు కుప్పకూలిన ఆంధ్రప్రదేశ్‌ను పునాదుల నుంచి నిర్మించింది తెలుగుదేశం ప్రభుత్వం కాగా, కురచ బుద్దితో,విద్వేషంతో విధ్వంసం చేసి వికృతానందం పొందుతుంది జగన్ ప్రభుత్వం. ఆదాయం కోల్పోయిన రాష్ట్రంలో ఆదాయం పెంచి ఆస్తులు కల్పించింది తెలుగుదేశం ప్రభుత్వం కాగా, ఆదాయం పెంచ చేతకాక ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసి,ఆర్థిక అరాచకత్వానికి పాల్పడి అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి దివాళా అంచుకు చేర్చిన ఘనత జగన్ ప్రభుత్వానిది.అన్ని రంగాలను అభివృద్ధి చేసి రెండంకెల వృద్ధి రేటు తెలుగుదేశం ప్రభుత్వం సాధించగా, అసమర్థ పాలనతో అన్ని రంగాలను నేలమట్టం చేసి రాష్ట్ర వృద్ధి రేటు ను 6 శాతానికి దిగజార్చింది జగన్ ప్రభుత్వం. తెలుగుదేశం ప్రభుత్వం మిగులు విద్యుత్ సాధించి కరంట్ కోతలు లేని రాష్ట్రాన్ని మీకు అప్పగిస్తే,విద్యుత్తు వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టి రాష్ట్రాన్ని అంధకారం చేసిన ఘనత జగన్ ప్రభుత్వానిది.ఐదేళ్లు విద్యుత్తు ఛార్జీలు పెంచకుండా పాలించింది తెలుగుదేశం ప్రభుత్వం కాగా.జగన్ ప్రభుత్వం నాలుగేళ్లలో 8 సార్లు విద్యుత్తు ఛార్జీలు పెంచి రూ 50 వేలకోట్ల కు పైగా ప్రజల పై భారం మోపింది. అయిదేళ్ల లో తెలుగుదేశం రూ 68 వేలకోట్లు ఖర్చుచేసి సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి, పట్టిసీమ నిర్మించి నదుల అనుసంధానం చేసి,72 శాతం పోలవరం పూర్తిచేస్తే,ఆ ప్రాజెక్టులను మోండి గోడలుగా మిగిల్చింది జగన్ ప్రభుత్వం. పేదలకు లక్షలాది టిడ్కో ఇళ్లు కట్టింది తెలుగుదేశం ప్రభుత్వం కాగా,వాటిని పాడుబెట్టింది వైసిపి ప్రభుత్వం. పుట్టుక నుండి మరణం వరకు అనేక సంక్షేమం పథకాలు అమలు చేసింది తెలుగుదేశం ప్రభుత్వం. అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసి అన్నార్తుల ఆకలి తీర్చింది తెలుగుదేశం కాగా,వాటిని రద్దు చేసి పేదల పొట్టకొట్టింది జగన్ రెడ్డి. రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుక, సంక్రాంతి కానుకలు ఇచ్చింది తెలుగుదేశం, వాటిని రద్దు చేసింది జగన్ రెడ్డి. పరిశ్రమలు తెచ్చి యువతకు లక్షలాది ఉద్యోగాలు కల్పించింది,నిరుద్యోగ భృతి ఇచ్చింది తెలుగు దేశం కాగా. నిరుద్యోగం పెంచింది, నిరుద్యోగ భృతి రద్దు చేసింది జగన్ రెడ్డి. పెట్టుబడులు రాబట్టింది తెలుగుదేశం ప్రభుత్వం, పెట్టుబడిదారులను వెళ్లగొట్టింది జగన్ రెడ్డి ప్రభుత్వం . తెలుగుదేశం ప్రభుత్వానికి,వైసిపి ప్రభుత్వానికి తేడా చాలా? ఇంకా కావాలా జగన్ రెడ్డి?ఇలా చెప్పుకుంటూ పోతే మీ నాలుగేళ్ల పాలనలో విధ్వంసానికి, వికృతాలకు అంతే ఉండదు. మీరా గత ప్రభుత్వానికి, వైసిపి ప్రభుత్వానికి తేడా గమనించమని ప్రజల్ని కోరేది జగన్ రెడ్డి?మీ పరిపాలన ఎంత బాగుందో,మీ సంబడం ఏమిటో గడప,గడపకి ప్రభుత్వ కార్యక్రమంలో బట్టబయలు చేశారు ప్రజలు. నాలుగేళ్లలో మీరేం చేశారో చెప్పుకోవడానికి ఏమి లేక చంద్రబాబు పై దుమ్మెత్తి పోస్తూ మీ పబ్బం గడుపుకొంటున్నారు. జగన్ రెడ్డి బటన్ నొక్కుడు సభల్లో చెబుతున్న అబద్దాలు వినలేక ప్రజలు పారిపోతున్నారు. సభలకు తీసుకొచ్చిన వచ్చిన ప్రజలను పోలీసులు బతిమిలాడి కూర్చుపెట్టాల్సిన పరిస్తితి. అబద్దాల ప్రకటనలతో జనాన్ని కొంతకాలమే మోసం చెయ్యగలరు. మీ అభిమాన రివర్స్ టెండరింగ్ పథకం మీకే రివర్స్ అయింది మీ సభలకు వచ్చిన జనం మీరు నోరు తెరవగానే రివర్స్ వెళ్లిపోతున్నారు. తన చెత్త పరిపాలనను చూసి తానె మురిసిపోవడం చూస్తుంటే గురివింద సామెత గుర్తుకు వస్తుంది.

## గడువు ముగుస్తున్నా సగం కూడా పూర్తికాని ఓట్ల పరిశీలన: అయ్యన్నపాత్రుడు



అనకాపల్లి: ఓట్ల పరిశీలనకు గడువు ముగుస్తున్నా సగం కూడా పూర్తికాని పరిస్థితి నెలకొందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి అయ్యన్నపాత్రుడు విమర్శించారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గంలో 21 రోజుల్లో 27 శాతం ఓట్ల పరిశీలన మాత్రమే పూర్తయింది. ఓట్ల పరిశీలనకు మిగిలిన 9 రోజుల గడువులో మిగిలిన 73 శాతం పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. పనుల్లో నిర్లక్ష్యం వహించిన ఉన్నతాధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలకు రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కు కోల్పోకుండా భరోసా కల్పించాలన్నారు.

## ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కు జైలుశిక్ష

విశాఖ: విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కు ఒక కేసులో స్థానిక కోర్టు ఆరు నెలల జైలు శిక్ష విధించింది. టీడీపీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచిన వాసుపల్లి తరువాత వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. గతంలో ఓ వ్యక్తిపై దాడి కేసులో ఏ2 ముద్దాయిగా వాసుపల్లి గణేష్ ఉన్నారు. ఆస్తి వ్యవహారానికి సంబంధించి ఇరువర్గాల మధ్య వివాదంలో జరిగిన ఈ దాడికి సంబంధించిన కేసులో విచారణ అనంతరం ఎమ్మెల్యే వాసుపల్లికి ఆరు నెలల సాధారణ జైలు శిక్ష, రూ.5 వేల జరిమానా విధిస్తూ విశాఖ రెండో అదనపు జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి తీర్పు చెప్పారు.

## మహిళా వాలంటీర్ ఆత్మహత్యాయత్నం

గుడివాడ: కృష్ణాజిల్లా గుడివాడలో తోటి వాలంటీర్, పంచాయతీ కార్యదర్శి చేస్తున్న ఆరోపణలతో మనస్తాపానికి గురైన వాలంటీర్ చంద్రకళ ఆత్మహత్యాయత్నం చేసింది. చంద్రకళ ఇతర పనులకు వెళ్తూ వాలంటీర్ విధులు నిర్వహించట్లేదని తోటి వాలంటీంతో పాటు, పంచాయతీ కార్యదర్శి కూడా ఆరోపణలు చేస్తున్నారు. దీంతో మనస్తాపంతో ఇంట్లోనే ఉరేసుకుని ఆత్మహత్యకు యత్నించింది. ఇరుగుపొరుగు వారు స్పందించి ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె గుడివాడ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతోంది.

## పోలీస్ స్టేషన్‌పై దాడి చేస్తే పట్టించుకోరా?

- ఏపీ పోలీస్ సంఘాలకు పౌరుషం లేదా?
- కానిస్టేబుల్ రాధమ్మపై దాడిని ఖండించిన కొల్లురవీంద్ర



మచిలీపట్నం (చైతన్యరథం): పోలీసుల పౌరుషం ప్రతిపక్షాలపైనేనా? పోలీసు కానిస్టేబుల్ రాధమ్మపై దాడి చేస్తే పోలీసులకి పౌరుషం రాదా..? మహిళా కానిస్టేబుల్ రాధమ్మకు అన్యాయం జరిగితే పోలీస్ సంఘాల పౌరుషం ఏమైంది..?, ఓ మహిళా కానిస్టేబుల్ వైసీపీ కార్పొరేటర్ దాడి చేస్తే పోలీసులకు చలనం లేదా? అని టీడీపీ మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. అనంతపురం జిల్లాలో ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌పై వైసీపీ కార్పొరేటర్ దాడిని ఆయన ఖండించారు. "తెలుగు దేశం మీద మొరిగే వాళ్ల చెవులకు ఇవి వినిపించావా..?, స్టేషన్ మీద, సిబ్బంది మీద దాడి జరిగితే.. మహిళా కానిస్టేబుల్ రాధమ్మ ధైర్యంగా పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇస్తే ఈ పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు..?, బాధితురాలైన మహిళా కానిస్టేబుల్ రాధమ్మను ఎందుకు వేధింపులకు గురిచేసి కేసును వాపస్ తీసుకునేలా ఒత్తిడి చేస్తున్నారు. అవసరమైతే బాధితురాలైన కానిస్టేబుల్ రాధమ్మపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెడతామని భయపెడుతున్న ఈ వ్యవస్థను దేనితో కడగాలి. వైసీపీ ప్రభుత్వ అరాచకం స్మృతి మించిపోతుంది. ప్రతిపక్ష పార్టీలపై దాడులకు తెగబడుతున్నారు. పోలీస్ స్టేషన్ల మీదే దాడికి దిగబడుతున్నారు. అయినా ఈ ప్రభుత్వానికి ఈ వ్యవస్థలకు చీమకుట్టినట్టైనా కూడా లేదు. ఈ ప్రభుత్వం అధికార మదంతో చేస్తున్న అరాచకాలకు చమరగీతం పడాల్సిన సమయం ఆసన్నమైందని కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు.

## టీడీపీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం

- కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన పలువురు -





నెల్లూరు (చైతన్యరథం): టీడీపీ అధికారంలోకి వస్తే ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం రెండు పూర్తిస్థాయిలో అందుతాయని, 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతిఒక్కరూ పనిచేయాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ కోరారు. శనివారం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని ఉప్పుటూరు గ్రామానికి చెందిన పలువురు కోటంరెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి కోటంరెడ్డి ఆహ్వానించారు. వైసీపీ ప్రభుత్వ అరాచకాలకు విసిగిపోయిన ప్రజలు మార్పు కోరుకుంటున్నారని టీడీపీతోనే భవిష్యత్తు ఉంటుందని నమ్మి పార్టీలో చేరుతున్న వారికి భవిష్యత్తులో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని కోరారు. మరోవైపు బుజబుజ నెల్లూరులో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్.సి. సెల్ అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ ఆధ్వర్యంలో వల్లూరు మహేష్, వల్లూరు భాస్కర్ వారి మిత్రబృందం తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

### కందమూరు, ఉప్పుటూరు గ్రామాల్లో మహాశక్తి చైతన్య రథయాత్ర ప్రారంభించిన కోటంరెడ్డి

మహానాడు వేదికగా రూపొందించిన సూపర్ సిక్స్ పథకాల్లో భాగమైన మహాశక్తి పథకం మహిళలకు ఎంతో దోహదం చేస్తాయని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వ్యాఖ్యానించారు. శనివారం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, దీపం పథకం, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు మహిళలకు ఎంతో దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్ళపాక అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌కు చేతకాకపోతే చంద్రబాబుతో ట్యూషన్ చెప్పించుకోవాలి: పట్టాభి



అమరావతి: సీఎం జగన్‌కు పరిపాలించడం చేతకాకపోతే తమ పార్టీ అధినేత చంద్రబాబు ఇంటికి వచ్చి ట్యూషన్ చెప్పించుకోవాలని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ హితవు పలికారు. ప్రజల కోసం మేము సలహాలు ఇవ్వడానికి సిద్ధమేన న్నారు. పేదలకు మంచి చేస్తామనే ముసుగులో జగన్ మోసాలు చేస్తున్నారు. కోర్టు వద్దన్నా రాజధాని అమరావతిలో ఆర్ 5 జోన్‌లో పేదలకు సెంటు భూములు ఇచ్చారు. అక్కడ స్థలాలు ఇవ్వడం వివాదం అని తెలిసినా ఇచ్చేశారు. బటన్ నొక్కుడు పేరుతో నొక్కేయడానికే డబ్బులు ఉంటాయా? పేదవాడి ఇళ్ల నిర్మాణానికి జగన్ దగ్గర డబ్బులు లేవా అని ప్రశ్నించారు.

## పుంగనూరు, తంబళ్లపల్లి నియోజకవర్గాల్లో పర్యటించాలి

**మానవ హక్కుల కమిషన్‌కు ఎమ్మెల్సీ శ్రీకాంత్ లేఖ**



చిత్తూరు: పుంగనూరు, తంబళ్లపల్లి నియోజకవర్గాల్లో పర్యటించాలని మానవ హక్కుల కమిషన్‌కు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ లేఖ రాశారు. పుంగనూరు, అంగళ్లు దగ్గర జరిగిన ఘటనలో టీడీపీపై అక్రమ అరెస్టులతో మానవ హక్కులు ఉల్లంఘనపై విచారణ జరిపించాలని లేఖ రాశారు. టీడీపీ వాళ్లపైనే దాడులు చేసి. తిరిగి వాళ్లపైనే అక్రమ కేసులు నమోదు చేసి వేధింపులకు గురి చేస్తున్నారన్నారు.

## బీజేపీ నాటకాలను పవన్ గుర్తించాలి: సీపీఐ రామకృష్ణ



విజయవాడ: జగన్ చేస్తున్న దారుణాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లి ఆయన సంగతి తేలుస్తానని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చెప్పటంపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అభ్యంతరం వ్యక్తం చేశారు. కేంద్రం దృష్టిలో పెట్టి జగన్ సంగతి తేలుస్తానన్న పవన్ వ్యాఖ్యలు ఆశ్చర్యకరంగా ఉన్నాయన్నారు. మోదీ సహకారం లేకుండా జగన్ ఇంతలా దారుణాలు చేయగలరా అన్నారు. జగన్‌పై ఉన్న కేసుల విచారణ ఏమైంది? బీజేపీ, వైసీపీ పెళ్లి కుదరలేదు.. కానీ సంసారం చేస్తున్నారు. పవన్ కూడా బీజేపీ నాటకాలను గుర్తిస్తే మంచిదని రామకృష్ణ హితవు పలికారు.

## ఏపీలో మేజర్ పోర్టు నిర్మించే ప్రతిపాదన లేదు

న్యూఢిల్లీ: ఏపీలో మేజర్ పోర్ట్ నిర్మించే ప్రతిపాదనేదీ లేదని కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జలమార్గాల శాఖ మంత్రి శర్బానంద సోనోవాల్ వెల్లడించారు. ఏపీ పునర్ వ్యవస్థీకరణ చట్టం 13వ షెడ్యూల్లో దుగరాజపట్నం మేజర్ పోర్ట్ ప్రతిపాదన ఉందన్నారు. నీతి ఆయోగ్ అధ్యయనంలో అక్కడ పోర్టు నిర్మాణం లభదాయకం కాదని వెల్లడైందన్నారు. కేంద్ర షిప్పింగ్, ఆర్థిక మంత్రిత్వ శాఖలు, ఏపీ ప్రభుత్వంతో కలిసి నీతి ఆయోగ్ అధ్యయనం చేసిందన్నారు. దుగరాజపట్నం సమీపంలోనే కృష్ణపట్నం, ఎన్నోర్, చెన్నై పోర్టులు ఉన్నందున, తీవ్రమైన పోటీలో దుగరాజపట్నం పోర్ట్ మనుగడ కష్టమని వెల్లడైందన్నారు. రామాయపట్నం పోర్టు అభివృద్ధిని ఏపీ ప్రభుత్వం చేపట్టినట్లు తెలిపారు. అయితే రామయపట్నం పోర్టు నాన్ మేజర్ పోర్టుగా నోటిఫై అయిందన్నారు. ఏపీలో మేజర్ పోర్టు నిర్మాణానికి ప్రస్తుతానికి ఎలాంటి ప్రతిపాదనలు లేవని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.

# రూ.40 కోట్ల ప్రజాధనాన్ని తాడేపల్లి ప్యాలెస్ కోసం వాడుకుంది జగన్ రెడ్డే

- గీతం యూనివర్సిటీపై రోజావి తప్పుడు ఆరోపణలు
- అధారాలతో డిబేట్‌కు వచ్చే ధైర్యం వైసీపీకి ఉందా?
- సవాల్ విసిరిన టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ



అమరావతి (చైతన్యరథం): విశాఖలో నందమూరి బాలకృష్ణ వియ్యంకుడు, గీతం యూనివర్సిటీ యాజమాన్యం 40 ఎకరాల భూములను ఆక్రమించుకున్నట్లు మంత్రి రోజా తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని, అధారాలు ఉంటే చూపించాలని టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ డిమాండ్ చేశారు. ప్రభుత్వ ధనాన్ని సొంతానికి వాడుకోవడం వైసీపీ నాయకత్వానికి స్వాభావికంతో వచ్చిన దోపిడీ అలవాటు అని, ఇడుపులపాయలో దళితుల అసైన్డ్ భూములు అక్రమించుకుని ఎస్టేట్ నిర్మించుకుంది జగన్ రెడ్డి కుటుంబం కాదా? అని ఆమె ప్రశ్నించారు. మంత్రి రోజా వ్యాఖ్యలను ఖండిస్తూ శనివారం అనురాధ ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. తాడేపల్లి ప్యాలెస్ కోసం రూ..40 కోట్ల ప్రజాధనాన్ని జగన్‌రెడ్డి ఏ విధంగా వాడుకున్నారో... మేం ఆధారాలతో వస్తాం... మాతో డిబేట్‌కు వచ్చే ధైర్యం వైసీపీ ఉందా? అని సవాల్ విసిరారు. గుడ్డ కాల్చి ఎదుటివారిపై వేయడం వైసీపీ నేతలకు అలవాటుగా మారిందని, అదే రీతిలో రోజా సైతం ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తప్పుడు ఆరోపణలు చేసి ప్రజలను నమ్మించాలనుకుంటే మీ బండారమే బయటపడుతుందని, తాడేపల్లి ప్యాలెస్ కోసం రూ.40 కోట్ల ప్రజాధనం ఏ విధంగా ఖర్చు చేశారో జీవోలతో సహా పంచుమర్తి అనురాధ తన పత్రికా ప్రకటనలో వివరించారు.

### జగన్ రెడ్డి సొంత ఇళ్లకి ప్రభుత్వ ధనం రూ.40 కోట్లు ఖర్చు వివరాలు

తాడేపల్లిలోని ఇంటి రోడ్ల విస్తరణ కోసం రూ. 5 లక్షలు, హెలిప్యాడ్, ఫెన్సింగ్, బారికేడ్లు, మరుగుదోడ్లు, సెక్యూరిటీ గార్డుల కోసం రూ. 1.89 కోట్లు, ఎలక్ట్రికల్, మెకానికల్ వర్క్స్ కోసం రూ. 3.63 కోట్లు, తాడేపల్లిలోని జగన్ నివాసానికి నిరంతర విద్యుత్ సరఫరా కోసం రూ. 8.50 కోట్లు, పీవీసీ రైన్ ప్రూఫ్ పగోడాస్, మొబైల్ టాయిలెట్స్, కూలర్ల కోసం రూ.22.50 లక్షలు, అల్యూమినియం విండోలు, డోర్ల కోసం రూ. 73 లక్షలు, తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం సంవత్సరపు ఖర్చుల కోసం 1.20 కోట్లు, ఫర్నిచర్ కోసం రూ.39 లక్షలు, సి.ఎం క్యాంపు కార్యాలయానికి దక్షిణం వైపు 0.148 ఎకరాల భూ కొనుగోలు కోసం రూ. 3.25 కోట్లు, హైదరాబాద్‌లోని లోటస్ పాండ్ వద్ద సీసీ కెమెరాలు, బ్యాగేజీ స్కానర్ల కోసం రూ. 24.50 లక్షలు, హైదరాబాద్ లోని లోటస్ పాండ్ ఇంటి ఎలక్ట్రికల్, మెకానికల్ పనుల కోసం రూ.35.50 లక్షలు, ఇడుపులపాయ సమాధిని టూరిజం ప్లేస్ గా తీర్చిదిద్దడానికి రూ.2.7 కోట్లు, ఇలా మొత్తం రూ.40.48 కోట్ల ప్రజాధనాన్ని జగన్ తన సొంతానికి వాడుకున్నారని జీవోలతో సహా తన పత్రికా ప్రకటనలో అనురాధ వివరించారు.

# కొత్త ప్రభుత్వంలో జగన్ కోర్టుల చుట్టూ తిరగాల్సిందే: పవన్

- ఆయన అక్రమాలకు ఏ మతం భూములైనా ఒక్కటే
- జాగా కనిపిస్తే జగన్ అండ్ కో వాలిపోతుంది
- గెలిపించిన జనాన్ని వదిలేసి పారిపోతాను అనడానికి ఎంపీకి సిగ్గుండాలి
- ఉత్తరాంధ్ర దోపిడీలపై విద్యార్థి లోకం తిరగబడాలి
- సిరిపురంలో వివాదాస్పద సీబీసీఎన్సీ భూములను పరిశీలించిన జనసేనాని



విశాఖపట్నం: జగన్ చేస్తున్న అక్రమాలు, భూ కబ్జాలకు రాష్ట్రంలో వచ్చే కొత్త ప్రభుత్వంలో విచారణ ఉంటుంది.. రోజూ జగన్ కోర్టులు చుట్టూ తిరగడం ఖాయమని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అన్నారు. విశాఖపట్నం సిరిపురం జంక్షన్లో అత్యంత వివాదాస్పదమైన సీబీసీఎన్సీ భూములను శనివారం సాయంత్రం పవన్ కళ్యాణ్ స్వయంగా పరిశీలించారు. వందల కోట్ల రూపాయల విలువైన భూముల్లో జరుగు తున్న పనులను, ఆ స్థలాన్ని పరిశీలించారు. పవన్ కళ్యాణ్ వెంట పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ఉన్నారు. ఈ సందర్భంగా సిరిపురం జంక్షన్లో నడి రోడ్డుపైనే మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "జగన్ అక్రమాలకు, కబ్జాలకు మతం, కులంతో సంబంధం లేదు. సింహాచలం భూముల దగ్గర నుంచి మసీదుల భూములు, క్రిస్టియన్ మిషనరీ భూములు ఏదైనా మింగేయ డమే. ఈ సందర్భంగా సిరిపురం జంక్షన్లో నడి రోడ్డుపైనే మీడియా ప్రతినిధులతో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ జగన్ అక్రమాలకు, కబ్జాలకు మతం, కులంతో సంబంధం లేదు. సింహాచలం భూముల దగ్గర నుంచి మసీదుల భూములు, క్రిస్టియన్ మిషనరీ భూములు ఏదైనా మింగేయ డమే. విశాఖ చాలా ప్రశాంతమైన నగరం. అలాంటి నగరాన్ని వైసీపీ నేతలు చెడగొడుతు న్నారని విమర్శించారు. క్రిస్టియన్ ట్రస్ట్‌కు చెందిన భూములను వైసీపీ నేతలు అన్యాయంగా కొట్టేశా రన్నారు. ఇక్కడి ఎంపీ సిగ్గు లేకుండా భార్యనీ, బిడ్డని, ఆడిటర్‌ను కూడా కిడ్నాపర్లు కూర్చోబెట్టి హింసిస్తే నోరు మెదపకుండా ఉన్నారన్నారు. కిడ్నా పర్లకు ఎంపీ మద్దతు ఇస్తున్నారని, దుర్మార్గులను వెనకేసుకొస్తున్నారని విమర్శించారు. తన కుటుంబ సభ్యులను కిడ్నాప్ చేసిన రౌడీ షీటర్ల తోనే ఎంపీ మిలాఖత్ అయ్యారని ఆరోపించారు. ఇది నీ ఇంట్లో సమస్య కాదు. ఆంధ్రప్రదేశ్ శాంతి భద్రతల సమస్య. వీటన్నింటినీ కచ్చితంగా కేంద్ర హోం శాఖ దృష్టికి తీసుకెళ్తా అని జనసేనాని స్పష్టం చేశారు. ప్రజలకు అండగా ఉండాల్సిన ఎంపీ, వ్యాపారాలు వద్దు.. హైదరాబాద్ వెళ్ళిపోతా నని అనడం ఎంతవరకు సబబు. ఎంపీ వెంటనే రాజీనామా చేయాలి. ఎన్నికలకు వెళితే ప్రజలే అండగా ఉంటారన్నారు. అడ్డగో లుగా ప్రైవేటు వ్యాపారాలు చేసుకునేం దుకా మీకు ఎంపీ పదవులు ఇచ్చింది. ఎంపీ చేస్తున్న అక్రమాలు, అన్యా యాలు, దోపిడీలు.. అన్నింటినీ బయటి కి తీసుకొస్తాం. కొత్త ప్రభుత్వం వచ్చాక కోర్టు చుట్టూ తిరగాల్సి వస్తుంది. గుర్తుపెట్టుకో. జనసేన దీనిపై పోరాటం చేస్తుంది. ఆలయ భూములు, మసీదు భూములు, క్రిస్టియన్ భూములు కబ్జా చేస్తున్నారని పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాదును కూడా ఈ వర్గం ఇలాగే దోపిడీ చేస్తేనే అక్కడి నుంచి తరిమేశారు. ఇదే కబ్జాలు జరిగితే ఉత్తరాంధ్ర డంపింగ్ యార్డులా మారిపోద్ది ..స్థలాలు వారి చేతిలోకి పోతాయి. ఉత్తరాంధ్ర కోసం ఆంధ్ర యూనివర్సిటీ విద్యార్థులు పోరాటం చేయాలి. జగన్ సర్కార్ కుట్రలపై ప్రజలు తిరగబడాలి. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు రాజ్యాంగాన్ని, ప్రజల ఆస్తులు కాపాడాల్సిన వాళ్లు. బెదిరింపులకు భయపడొద్దు. రౌడీలు, గుండాలు రాజ్యమేలుతున్నారని పవన్ కల్యాణ్ మండిపడ్డారు. ఏపీలోని ప్రతి విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్తానన్నారు.

### వాలంటీర్ వ్యవస్థపై మరోసారి పవన్ నిప్పులు

వాలంటీర్ల వ్యవస్థపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ మరోసారి నిప్పులు చెరిగారు. వాలంటీర్ల వ్యవస్థ దండుపాళ్యం బ్యాచ్‌లా తయారైందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఒంటరి మహిళల ఇళ్లకు వెళ్లి గొంతులు కోస్తున్నారని ఆరోపించారు. తనపై విధించిన ఆంక్షలు వాలంటీర్లకూ విధిస్తే రాష్ట్రంలో అరాచకాలు ఉండవని అన్నారు. వాలంటీర్ ఉద్యోగానికి పోలీస్ వెరిఫికేషన్ ఉండాలని డిమాండ్ చేశారు. వారాహి యాత్రలో భాగంగా విశాఖపట్నంలో పర్యటిస్తున్న పవన్.. పెందుర్తిలో వాలంటీర్ చేతిలో హత్యకు గురైన వృద్ధురాలి కుటుంబాన్ని పరామర్శించారు. పెందుర్తిలో కోటగిరి వరలక్ష్మి అనే వృద్ధురాలు వాలంటీర్ వెంకట్ చేతిలో గత నెలలో హత్యకు గురైన విషయం తెలిసిందే. బంగారు నగల కోసం వాలంటీర్ ఆ వృద్ధురాలిని హత్య చేశాడు. ఈ నేపథ్యంలో, వరలక్ష్మి కుటుంబ సభ్యులను పవన్ కల్యాణ్ శనివారం పరామర్శించారు. వరలక్ష్మి నివాసానికి వెళ్లిన పవన్ అక్కడ వరలక్ష్మి చిత్ర పటానికి నివాళులు అర్పించారు. విషాదంలో ఉన్న ఆ వృద్ధురాలి కుటుంబ సభ్యులను ఓదార్చారు. తర్వాత ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వృద్ధురాలిని వాలంటీర్ చంపేస్తే అధికార పక్షం నుంచి స్పందనే లేదని విమర్శించారు. ప్రతి కుటుంబం.. తమ పిల్లలు, మహిళల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉత్తరాంధ్ర, విశాఖ నుంచే మహిళలు ఎక్కువగా అదృశ్యమవుతున్నారని అన్నారు. గతంలో మహిళల మిస్సింగ్ గురించి పరిశోధన సంస్థలు చెప్పిన గణాంకాలనే తానూ చెప్పానని అన్నారు. వ్యవస్థలో తప్పులుంటే సరిదిద్దుకోవాలని హితవు పలికారు. ఈ పర్యటనలో పవన్ వెంట జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ కూడా ఉన్నారు.

## కుప్పం ఆర్డీవోకు టీడీపీ నేతల ఫిర్యాదు

చిత్తూరు: కుప్పం నియోజకవర్గంలోని రామకుప్పం, గుడి పల్లిలో పంచాయతీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థుల నామినేషన్ల తిరస్కరణపై కుప్పం ఆర్డీవోకు టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. ఎన్నికల అధికారులు వైసీపీ నేతలు చెప్పినట్లుగా చేస్తున్నారని పేర్కొన్నారు. టీడీపీ అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## గుడివాడ-కంకిపాడు రోడ్డు వేసేదెప్పుడు?

- రోడ్లేయలేని రక్షస పాలనకు చరమగీతం పాడుతాం
- వారంలో పనులు చేయకుంటే కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామన్న వర్ల కుమార్ రాజా..



పామర్రు (చైతన్యరథం): ప్రభుత్వ చేతకానితనం, మౌలిక సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం ప్రజలకు ప్రాణ సంకటంగా తయారైంది. నాలుగేళ్ల పాలనలో.. రాష్ట్రంలో నాలుగు అడుగులు కూడా రోడ్లు వేయలేని జగన్ రెడ్డి పనితీరు ఆశ్చర్య కరంగా ఉందని పామర్రు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వర్ల కుమార్ రాజా అసహనం వ్యక్తం చేశారు. పెద్దపారుపూడి మండలం వెంట్రప్రగడ గ్రామం వద్ద గుడివాడ-కంకిపాడు రోడ్డును పరిశీలించారు. యమలోకానికి షార్ట్ కట్‌లా రోడ్లు తయారైనప్పటికీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ కనీసం పట్టించుకోవడం లేదు. బైకుపై వెళ్లేవారు నిత్య నరకం అనుభవిస్తున్నారు. వారానికో బస్సు ప్రమాదం, రోజుకు పది బైకు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. కాళ్లూ చేతులు విరిగి ప్రజలు ఆస్పత్రుల చుట్టూ తిరుగుతుంటే.. ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అందులో కూడా కమిషన్లు దండుకునేందుకు సిద్ధమవుతున్నాడే తప్ప.. పనులు చేసే ఆలోచన చేయడం లేదు. ఎమ్మెల్యే అనిల్ కుమార్ పెంచి పోషిస్తున్న ఇసుక మాఫియా, మట్టి మాఫియాలతో రోడ్లన్నీ ఛిద్రమయ్యాయి. వారం రోజులు గడువిస్తున్నాం.. పనులు చేసి రోడ్లను మెరుగుపర్చకుంటే.. తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తానని వర్ల కుమార్ రాజా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చలసాని రమేష్, మండల కార్యదర్శి మనిముక్కు రాంబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు సుబ్బయ్య, గ్రామ కార్యదర్శి బాబు, పార్లమెంటు నాయకులు, నియోజకవర్గ నాయకులు, మండల గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

## పచ్చని కోనసీమను దివిసీమగా చేస్తున్న ప్రభుత్వం

- రైతాంగం తీవ్రంగా నష్టపోతుంది
- పంట నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్
- రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు



కొత్తపేట (చైతన్యరథం) : ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల కారణంగా పాడిపంటలతో, పచ్చదనంతో అలరారే కోనసీమ ప్రాంతం నేడు చెరువులుతో నిండిపోయి దివిసీమను తలపిస్తోందని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు బండారు సత్యానంద రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమజిల్లా కొత్తపేట మండలం అవిడి గ్రామంలో చెరువులు కారణంగా దెబ్బతింటున్న పొలాలను సత్యానందరావు పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇష్టాను రీతిన వ్యవసాయ భూములను చెరువులుగా మార్చుకోవడానికి అనుమతులు మంజూరు చేస్తూ ఈ ప్రాంతాన్ని ఎడారి చేస్తుందని చెరువులను అనుకుని ఉన్న పంట పొలాలు దెబ్బతిని చౌడు భూములుగా మారుతున్నాయని, రైతాంగం తీవ్రంగా నష్టపోతోందని, ప్రభుత్వం ఇకనైనా కళ్ళు తెరిచి చెరువులు తవ్వకాలని అడ్డు కోవాలి, ఉన్న చెరువులని పూడ్చివేయాలి, రైతుల పొలాలని కాపాడాలని, పంట నష్టపోయిన రైతులకు తగిన నష్ట పరిహారం అందించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అవిడి నాయకులు, కార్యకర్తలు సత్యానందరావుతో పాల్గొన్నారు.



కడప సెంట్రల్ జైలులో ఉన్న పుంగనూరు బాధితులను పరామర్శించి జైలు దగ్గర ఉన్న కుటుంబసభ్యులకు ధైర్యంచెప్పిన మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి, ఇంచార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి ,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు

# కృష్ణాజిల్లా రైతాంగాన్ని పట్టించుకునే నాధుడు లేడు

- గౌడౌన్ల నిర్మాణం, ఇతర రాష్ట్రాల్లో వ్యాపారాలతో పేర్ని నాని బిజీ..
- కమీషన్లు వసూళ్లలో జోగి బిజీ... కోడి పకోడీ మాటలతో ఒకడు బిజీ
- మండిపడ్డ మాజీమంత్రి కొల్లు రవీంద్ర, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు



మచిలీపట్నం (చైతన్యరథం) : కృష్ణాజిల్లా రైతాంగాన్ని పట్టించుకునే నాధుడు లేదని, ప్రభుత్వ నిర్లక్షం కారణంగా బందరు మండలం బుద్దలపాలెంలో వరినారు ఎండిపోయిందని, వైసీపీ నేతలు కమీషన్లు వసూళ్లలో, వ్యాపారాలతో, బూతులు తిడుతూ బిజీగా ఉంటూ రైతులను పూర్తిగా గాలికొదిలేశారని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. ఖరీఫ్ సీజన్ లో సరైన వర్షాలు లేక, పొలాలకు నీళ్లు సరిగ్గా అందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా అధికార పార్టీ నాయకులు కనీసం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. శనివారం మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావుతో కలిసి నీరు లేక ఎండిపోతున్న పంట పొలాలను కొల్లు రవీంద్ర పరిశీలించారు. మొన్నటి వరకు అతివృష్టి వర్షాల కారణంగా పంటు మునిగి రైతులు నష్టపోతే... ఇప్పుడు నీరు లేక పంటలు ఎండిపోయి రైతాంగం నష్టపోతుంద న్నారు. అసలు వైసీపీ ప్రభుత్వానికి నీటి యాజమాన్య బాధ్యతలు గురించి తెలుసా? అని ప్రశ్నించారు. ఇరిగేషన్ మంత్రికి సినిమాలు, సినిమా నటులు విమర్శించేదుకు, ఢిల్లీ వెళ్లి సినిమాల గురించి పిర్యాదు చేసేందుకు సమయం ఉంది కానీ... నీటి పారుదలపై మాత్రం అధికా రులతో చర్చించేందుకు సమయం లేకపోవడం బాధాకర మన్నారు. ఈ అసమర్థ పాలకుల అసత్య ప్రకటనలు నమ్ముకుని రైతులు నిండా మునిగిపోయారని, రైతులు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి రైతులను ఆదుకోవాలని, తక్షణమే నీరు వదలి పంటలు నష్టపోకుండా చూడాలన్నారు. నష్టపోయిన రైతులకు నష్టపరి హారం చెల్లించాలని కొల్లు రవీంద్ర డిమాండ్ చేశారు. ఇలాగే రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే టీడీపీ ఆధ్వర్యంలో రైతుపోరు నిర్వహించి అన్నదాతలకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని కొల్లు హెచ్చరించారు.

**రాష్ట్రంలో చేతగానీ పాలన నడుస్తోంది : కొనకళ్ళ నారాయణరావు**

ఆపదలు వచ్చినప్పుడు రైతులను ఆదుకునేందుకే ప్రభుత్వాలు ముందుకు రావాలని, కానీ వైసీపీ పాలనలో రైతులు కష్టాల్లో ఉన్నప్పుడు పట్టించుకోకుండా సొంత వ్యాపారాలు చేసుకుంటూ ప్రజా సమస్యలు పట్టించుకోకపోవడం దారుణమని మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు అన్నారు. రాష్ట్రంలో ఒక చేతకాని ప్రభుత్వం పాలన ఉందని, చేతకాని నిదర్శ పాలనకు నిదర్శనమే ఈరోజు రైతాంగం పడుతున్న ఇబ్బందులు అని వ్యాఖ్యానించారు. మచిలీపట్నంలో భిన్నమైన వాతావరణ పరిస్థితులు ఉండటం వలన ఒక్కొక్క సారి అధిక వర్షాలు... లేదంటే పూర్తిగా కరవు వచ్చే పరిస్థితులు ఉన్నాయన్నారు. ప్రస్తుతం వర్షాలు లేక సకాలంలో ప్రభుత్వం నీరు విడుదల చేయకపోవడం వలన మరోసారి రైతు పంట నష్టపోతున్నారని దీనికి ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. గత ప్రభుత్వంలో రైతులకు నీటి సమస్య రాకుండా పట్టిసీమ నిర్మాణం చేపట్టి రైతాంగానికి నీటి సమస్య లేకుండా చేశారని అన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని బేసజాలకు పోకుండా రైతు సమస్య పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించి నీటి పంపిణీ సకాలంలో జరిగేలా చూసి రైతుల్ని ఆదుకోవాలని హితవు పలుకుతున్న అని కొనకళ్ల నారాయణ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు అధ్యక్షులు గొపు సత్యనారాయణ, పార్టీ అధ్యక్షుడు కుంచె నాని, క్లస్టర్ ఇంఛార్జి సోమశేఖర్, రైతు నాయకులు అల్ల మాధవ, బడే రమణ, పామర్తి లక్ష్మణ్, మీనవల్లి నాగేశ్వర రావు, తీరుమాని నారాయణ, శ్రీరామ్, మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేతకాని ఎమ్మెల్యేలు నియోజకవర్గానికి ఉండడం విచారకరం : కొల్లూరి వెంకటేశ్వరరావు

- దివిసీమ పర్యాటకరంగంపై చర్చించలేని ఎమ్మెల్యే
- అభివృద్ధికి నోచుకోలేని కరకట్టలు, సముద్రకట్టలు
- అబివృద్ధి చేస్తున్నాం అంటూ ప్రజలను మభ్య పెట్టడం

అవనిగడ్డ (చైతన్యరథం) : రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి నియోజకవర్గానికి వస్తే దివిసీమ పర్యాటక రంగంపై చర్చించలేని చేతకాని శాసనసభ్యులు అవనిగడ్డ నియోజకవర్గానికి ఉండటం విచారకరం అని తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం అవనిగడ్డ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో కొల్లూరి మాట్లాడుతూ... శుక్రవారం అవనిగడ్డ నియోజకవర్గ సమీక్షా సమావేశానికి మంత్రి రోజా వస్తే నియోజకవర్గ సమస్యలు మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లకుండా, సమస్యలను పరిష్కారం చేయాలని ఆలోచన లేని ఎమ్మెల్యే గా సింహాద్రి రమేష్ బాబు ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకపక్క నియోజకవర్గ పరిధిలో పంట కాలువలకు సరిపడా సాగునీరు విడుదల చేయకపోవడంతో నాట్లు వేసుకున్న పొలాలు, నెర్రులిచ్చి నాట్లు కాపాడుకోలేని దుస్థితిలో నేడు రైతులు ఉన్నారని, మరోపక్క డ్రైన్లు బాగుచేయకపోవడంతో వందల ఎకరాల పొలాలు ముంపుకు గురయ్యి రైతులు నష్టపోతున్నారని అన్నారు. రైతుల సమస్యలను సమీక్షా సమావేశంలో మంత్రితో స్థానిక ఎమ్మెల్యే చర్చించాల్సిన బాధ్యత లేదా అని ప్రశ్నించారు. దివిసీమకు రక్షణ వారధిగా ఉన్న కరకట్టలు, సముద్రకట్ట అభివృద్ధికి నోచుకోకుండా దయనీయ స్థితిలో ఉంటే కనీసం మంత్రిని అడిగి నిధులు సమకూర్చుకోవాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యే పై లేదా అని ప్రశ్నిందారు. నియోజక వర్గ పరిధిలో నది ప్రవాహం మార్చుకోవడంతో పాత ఎడ్లంక, ఎదురుమొండి, నాచుగుంట గ్రామాలు కోతకు గురవుతుంటే వాటి పరిరక్షణ కోసం మంత్రితో చర్చించాల్సిన బాధ్యత ఎందుకు స్థానిక ఎమ్మెల్యే కు ఎందుకు లేకుండాపోయింది అని ప్రశ్నించారు. పర్యాటక శాఖా మంత్రి అయిన రోజా నియోజకవర్గానికి విచ్చేస్తే అవనిగడ్డ నియోజకవర్గ



పరిధిలో నిర్మాణంలో ఆగిపోయిన నాగాయలంక జలక్రీడల కేంద్రం, ఘంటసాలలో శయన బుద్ధ ప్రాజెక్ట్, పాలకాయతిప్ప బీచ్ ప్రాంత అభివృద్ధి గురించి స్థానిక ఎమ్మెల్యే ఎందుకు అడగలేకపోయారో తెలపాలని డిమాండ్ చేశారు.

అవనిగడ్డ, కోడూరు రోడ్డు నిర్మాణం విషయంలో ఇంకెంతకాలం మౌనం వహిస్తారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దివిసీమ ప్రజల జీవనాడి అయిన పులిగడ్డ అక్విడక్ట్ మరమ్మత్తుల విషయంలో ఏప్రిల్ నెలలోనే పనులు పూర్తి చేశామని స్థానిక ఎమ్మెల్యే చెపుతుండగా, అధికారులు మాత్రం పనులు అవ్వలేదు. బిల్లులు కూడా ఇవ్వలేదని చెపుతుండటం ఆశ్చర్యంగా ఉందని అన్నారు. జగన్మోహనరెడ్డి నుండి స్థానిక ఎమ్మెల్యే వరకు అభివృద్ధి చేసేస్తున్నాం అంటూ ప్రజలను మభ్యపెడుతూ, కల్లబొల్లి కబుర్లతో కాలక్షేపం చేస్తున్నారని, సమస్యల పరిష్కారం దిశగా ఆలోచించే పరిస్థితి ప్రభుత్వానికి లేదని ఈ సమావేశంలో తేటతెల్లమయ్యిందన్నారు. మంత్రిని నియోజకవర్గానికి తీసుకుని వచ్చి టీడీపీ నాయకులు నారా చంద్రబాబు నాయుడుని, నారా లోకేష్‌ని, జనసేన నేత పవన్ కళ్యాణ్‌ని తిట్టించారు తప్ప నాలుగేళ్ళలో అభివృద్ధి జరిగింది ఏమి లేదని విమర్శించారు. ఇటువంటి సమావేశాలు నిర్వహించి ప్రజాధనం దుర్వినియోగం చేయమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి షేక్ బాబావలి, తెలుగుదేశం పార్టీ నేతలు ఘంటసాల రాజమోహనారావు, యలవర్తి చిన్నా, మండలి వినయ్, తండు గంగాధర్, రేపల్లె అంకినీడు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో మహిళా పోలీసులకు కూడా రక్షణ లేదు

- లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్



అనంతపురం (చైతన్యరథం) : జిల్లా లోని వైసీపీ గూండా లు ఎస్.ఈ.బి పోలీస్ స్టేషన్ పై చేసిన దాడిని ఖండించారు. వైసీపీ నాయకులు అక్రమ మద్యం రవాణా చేస్తూ పట్టుబడ్డారని, కొంతమంది వైసీపీ నాయకులను అరెస్టు చేస్తే, పోలీసులపై దాడి చేసి, అక్కడ మహిళా కానిస్టేబుల్ పై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. జగన్ రెడ్డి పాలనలో పోలీసులకు కూడా రక్షణ లేకుండా పోయిందని రాష్ట్ర కార్య నిర్వా హక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ ఆరోపించారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాధమ్మ అనే కానిస్టేబుల్ పై దాడి చేస్తే అమె కేసు పెడితే కేసు వాపసు తీసుకోమని వైసీపీ నాయకుల నుండి ఒత్తిడి తెచ్చారని, ఆమె కన్నీరు పెట్టుకొని బాధపడే పరిస్థితికి జగన్ రెడ్డి తీసుకువచ్చాడన్నారు. పోలీసులను చూసి రౌడీలు పారిపోవడం విన్నాము కానీ, జగన్ రెడ్డి పాలనలో వైసీపీ రౌడీలు పోలీసులు పై దాడి చేయడం చూస్తున్నామని ఎద్దేవా చేశారు.

ఈ ఘటన పై పోలీ సుల సంఘం ఏం జవాబు చెబుతారని ప్రశ్నించారు. పోలీసులపై అధికారులు పార్టీ నాయకులు దాడులు చేస్తుంటే పోలీసుల సంఘం కనీస స్పందన లేకపోవడం దురదృష్టకరమన్నారు. అధికార పార్టీ నాయకు లు చెప్పిన దానికల్లా తల ఊపడానికి అలవాటు పడిన కొంతమంది పోలీసులు వల్ల పోలీసు వ్యవస్థకే ఈ దుస్థితి ఏర్పడిందన్నారు. న్యాయస్థానం ఈ ఘటనపై సుమోటోగా కేసు స్వీకరించి దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు.

## మహిళలందరూ టీడీపీకి ఓట్లు వేసి అండగా ఉందాం

- 19వ డివిజన్ మహాశక్తి కార్యక్రమంలో తెలుగు మహిళలు



విజయవాడ తూర్పు (చైతన్యరథం): వైఎస్సార్సీపీ నాయకులు మహిళలను కించ పరిచేలా మాట్లాడుతుంటే టీడీపీ మాత్రం మహిళలను గౌరవిస్తూ వారి కోసం దేశంలో ఎక్కడా లేనంటువంటి సంక్షేమ పథకాలను రూపొందిస్తోందని తెలుగు మహిళా తూర్పు విభాగం ఉపాధ్యక్షురాలు దూపాటి శాంతకుమారి చెప్పారు. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఆదేశానుసారం శనివారం ఉదయం 19వ డివిజన్ జార్జ్ పేటలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా మహాశక్తి వాహనం ద్వారా ప్రచారం నిర్వహించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత అమలు చేసే సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి తెలుగు మహిళా విభాగం నాయకులు వెళ్ళి కరపత్రాలను అందచేసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతకుమారి మాట్లాడుతూ అన్న నందమూరి తారాక రామారావు హయాం నుంచి తెలుగుదేశం పార్టీలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, ఆ విధానాన్నే నేటికి చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారని చెప్పారు. మహిళల సంక్షేమం తెలుగుదేశం పార్టీ ద్వారానే సాధ్యమని చెప్పారు.

## గండేపల్లిలో పలువురిని పరామర్శించిన జ్యోతుల నెహ్రూ



గండేపల్లి (చైతన్యరథం) : గండేపల్లి మండలంలో గండేపల్లి, మల్లేపల్లి, జెడ్. రాగం పేట గ్రామానికి చెందిన పలువురిని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పరామర్శించారు. గండేపల్లి గ్రామానికి చెందిన నందంరాంబాబు ఇటీవల కాలుకి ఇన్ఫెక్షన్ కావడంతో వైద్యం చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న అయనను పలకరించి ఆరోగ్య విషయాలు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న జ్యోతుల నెహ్రూ అదే గ్రామానికి చెందిన నక్క సూర్యనారాయణ, గద్దె రామచంద్ర రావు, పల్లి రాముడు ఇటీవల మరణించడంతో వారి కుటుంబాలను మల్లేపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోతుల చక్రం, అదే గ్రామానికి చెందిన నట్టే పకీర్ ఇటీవలే మరణించడంతో వారి కుటుంబాన్ని జెడ్ రాగం పేట గ్రామానికి చెందిన దేవరపల్లి అన్నవరం, అదే కుటుంబానికి చెందిన దేవరపల్లి ముత్యాలమ్మ ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన రాష్ట్ర టీడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఈ కార్యక్రమంలో గండేపల్లి మండల టీడిపి అధ్యక్షులు పోతులమోహనరావు, దాపర్తి సీతారామయ్య, అడబాల భాస్కరరావు, వెలమాటి కాశి, కందుల కొండయ్య చౌదరి, ఇప్పర్ల బాబి, చాగంటి సత్యనారాయణ మూర్తి, వెంపాటి రాజు, లంజపల్లి రామకృష్ణ, ఇప్పర్ల సురేష్, పైలా వెంకన్న, ఉప్పలపాటి సత్తిబాబు, ఉండవల్లి వరప్రసాద్, కురుకూరి శ్రీనివాస్, వెంపాటి సతీష్, చిటికెల కన్నబాబు, గండేపల్లి మల్లేపల్లి జెడ్ .రాగం పేట టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి

# ఆదేశాలతోనే నామినేషన్ల తిరస్కరణలు

- ఎమ్మెల్యే ఒత్తిడి చేశారు.. ఆర్డీఓ ఆదేశించారు.. ఆర్ఓ పాటించారు
- నామినేషన్లు అంగీకరించకపోతే... ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తాం
- మాజీ మంత్రి పరిటాల సునీత హెచ్చరిక



రాప్తాడు (చైతన్యరథం): ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ఒత్తిడితోనే చెన్నేకొత్తపల్లి మండలంలో జరుగుతున్న ఉప ఎన్నికల నామినేషన్లను తిరస్కరించారని మాజీ మంత్రి పరిటాల సునీత తీవ్రస్థాయిలో అగ్రహం వ్యక్తం చేశారు. న్యామద్దల, గంగినేపల్లి తండా పంచాయతీలలోని రెండు వార్డులకు వివిధ కారణాలతో ఉప ఎన్నికలు జరుగుతుండగా.. తెలుగుదేశం పార్టీకి మద్దతుదారులుగా ఉన్నవారు నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్లు వేసే సమయంలో అన్ని పత్రాలు ఉన్నట్లు అక్నాలెడ్జ్ మెంట్ కూడా ఇచ్చారు. అ తరువాత మీ నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయని ఆర్ఓ అశోక్ నాయక్ చెప్పడంపై తెలుగుదేశం పార్టీ నాయకులు ఇప్పటికే ఆందోళన చేపట్టారు. ఈ అంశంపై మాజీ మంత్రి పరిటాల సునీత తీవ్రంగా స్పందించారు. మండల నాయకులతో కలిసి ధర్మవరం ఆర్డీవో కార్యాలయానికి వెళ్లారు అక్కడ ఆర్డీఓకు అన్ని అంశాలు వివరించారు. నామినేషన్లకు సమర్పించిన పత్రాలు అన్ని చూపించారు. నామినేషన్ వేసేటప్పుడు అన్ని పత్రాలు ఉన్నాయని అక్నాలెడ్జ్‌మెంట్ ఇచ్చారని.. అయితే అ తర్వాత పత్రాలు సరిగా ఇవ్వలేదని సంతకాలు సరిగా లేవని నామినేషన్లు తిరస్కరించారని ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లారు. మరోవైపు 10వ తేదీ నామినేషన్లు వేస్తే 10వ తేదీనే ఎలా తిరస్కరిస్తరనకు డేట్ వేస్తారని.. అక్కడ డేట్ కూడా అలాగే వేశారని సునీత ఆర్డీఓను ప్రశ్నించారు. అయితే ఆర్డిఓ అన్ని ప్రశ్నలకు తాను పరిశీలిస్తానని.. పిలిచి అడుగుతానని సమాధానం ఇస్తూ వచ్చారు.

ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ ఇది పక్కాగా తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు ఎన్నికల బరిలో ఉండకూడదని.. ఏకగ్రీవం చేసుకోవాలన్న ఉద్దేశంతోనే ఇలా చేశారని అగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ఒత్తిడితోనే ఆర్డిఓ తిప్పే నాయక్ ఆదేశాల మేరకు ఆర్.ఓ అశోక్ నాయక్ నామినేషన్లను తిరస్కరించారని సునీత ఆరోపించారు. ఎక్కడైనా నామినేషన్లు ఒకేరోజు వేసి తిరస్కరణ కూడా ఒకేరోజు ఎలా చేస్తారని ప్రశ్నించారు. అసలు ఆర్ఓ కు చదువు వస్తుందా రాదా అంటూ సునీత నిలదీశారు. నామినేషన్లు తిరస్కరించారని టిడిపి నాయకులు ఆందోళన చేస్తున్న సమయంలో తాను ఆర్డీఓకు నాలుగు సార్లు ఫోన్ చేసిన తీయలేదన్నారు. కానీ సమయం అయిపోయిన తర్వాత ఆర్డీఓ ఫోన్ ఎత్తుతారని అంటే దీని అర్థం ఏంటని ప్రశ్నించారు. ఇది పక్కాగా ఆర్డీఓ ఆదేశాల మేరకే ఆర్ఓ పాటించినట్లు తెలుస్తోందని సునీత అనుమానం వ్యక్తం చేశారు ఆర్ఓ కు చాలా చిన్న వయసని.. ఆయనకు మంచి భవిష్యత్తు ఉందని.. కానీ ఇలా ఎవరో చెప్పిన మాటలు విని చేస్తే భవిష్యత్తులో ఎక్కడున్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదని సునీత వార్నింగ్ ఇచ్చారు. ఇప్పటికైనా ఈ విషయంలో పునరాలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని లేకపోతే ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని ఆమె హెచ్చరించారు.

## జగనన్న - రోడ్డు గుంతల అభివృద్ధి పథకం

- తిరువూరు నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి భయానకంగా మారింది
- మొద్దు నిద్రపోతున్న వైసీపీ ఎమ్మెల్యే రక్షణనిధి
- ప్రజా సమస్యలు నీకు పట్టవా.. బహిరంగ చర్చకు నేను సిద్ధం.. అంటూ ఛాలెంజ్ చేసిన దేవదత్



తిరువూరు (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగున్నర సంవత్సరాలు పూర్తి అవుతావుంది, కనీసం తిరువూరుకి 2 నుంచి 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న అక్కపాలెం రోడ్డుకి గుంతలు కూడా పూడ్చలేని నీకు ఎమ్మెల్యేగా కొనసాగే అర్హత లేదని తిరువూరు టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి శావల దేవదత్ అరోపించారు. తిరువూరు టు అక్కపాలెం అర్.అండ్.బి రోడ్డు మరియు తిరువూరు టూ వావిలాల అర్.అండ్.బి రోడ్డు పరిశీలన కార్యక్రమంలో ఇన్చార్జి శావల దేవదత్ , మాజీ ఎంపీపీ గద్దె వెంకన్న, అక్కపాలెం మరియు రాజుగుడెం తెదేపా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ ఎమ్మెల్యే రక్షణ నిధిని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ.. మొద్దొడు అని వైఎస్సార్‌సీపీ నాయకులు ముద్దు ముద్దుగా పిలుచుకునే రక్షణనిధి మొద్దు నిద్ర పోతున్నాడంటూ విమర్శించారు.

అక్కపాలెం నుండి తిరువూరు పట్టణానికి నిత్యం రాకపోకలు సాగించాలంటే భయానకంగా ఉందని గ్రామస్తులు తెలిపారు వర్షం పడిందంటే రోడ్డుమీద గుంతలు ఎక్కడున్నాయో తెలియని పరిస్థితి, రోడ్డు ప్రమాదాలకు గురైతే వారి యొక్క విలువైన ప్రాణాలకు మీరు, మీ ముఖ్యమంత్రి జగన్ పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఎమ్మెల్యే రక్షణ నిధి ఒక్కసారి అక్కపాలెం, వావిలాల రోడ్డు లో ప్రయాణించి చూడవయ్యా, మీ ముఖ్యమంత్రి లాగా తాడేపల్లిలో పిల్లి లాగా ఉన్నట్లు నీవు కూడా ఎప్పుడు ఎక్కడ ఉంటావో తెలియని పరిస్థితి. నియోజకవర్గంలో ఉన్న గ్రామ సమస్యలను తెలుసుకున్నావా అంటూ నిలదీశారు. ఈ సందర్భంగా రక్షణ నిధి నీకు సవాల్ విసురుతున్నా, నీకు తిరువూరు నుంచి అక్కపాలెం, వావిలాల వెళ్లే రహదారి దగ్గరకు బహిరంగ చర్చకు వచ్చే దమ్ము ధైర్యం నీకున్నదా, ప్రజా సమస్యలు నీకు పట్టవా నీకు దమ్ముంటే ఇక్కడికి రా అంటూ ఛాలెంజ్ విసిరారు.

## మహాశక్తి పథకాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం

- నిడదవోలు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి బూరుగుపల్లి శేషారావు



ఉండ్రాజవరం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో 'భవిష్యత్తుకు గ్యారెంటీ'లో భాగంగా మహిళల కోసం టీడీపీ హామీ ఇచ్చిన 'మహాశక్తి' పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని శనివారం ఉండ్రాజవరం మండలం పాలంగి గ్రామంలో నిడదవోలు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో నిర్వహించిన నిడదవోలు నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు నల్లూరి పుష్పవతి, ఇసుకపల్లి ప్రభావతి, రాపాక ప్రమీల కుమారి, వనచర్ల దివ్య, చెల్లంకి సౌభాగ్య లక్ష్మి, సి. హెచ్ క్రుపావతి, కె. కృష్ణ వేణి , నిడదవోలు నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు , మహిళలు అభిమానులు పాల్గొన్నారు.

## టీటీడీ కళ్యాణమండపం మంజూరైందని శిలాఫలకం, భూమి పూజ చేసిన ఆనవాలు ఎక్కడ బుగ్గన...?

- 24గంటల్లో మంజూరు అయిన లెటర్ చూపించాలి
- లేని పక్షంలో బుగ్గన డోన్ నియోజకవర్గ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి
- డోన్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి



డోన్ (చైతన్యరథం) : జాతీయ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు "సెల్ఫీ ఛాలెంజ్" కార్యక్రమంలో భాగంగా డోన్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి మంజూరు కానీ టీటీడీ కళ్యాణమండపంని ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి శిలాఫలకం, భూమి పూజ ఎలా చేస్తారని డోన్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి సెల్ఫీ ఛాలెంజ్ ద్వారా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి మాట్లాడుతూ... ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి 6 నెలల క్రిందట మాజీ టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డిని పిలిచి ఆర్భాటంగా డోన్ దగ్గర ఉడుములపాడు గ్రామంలో 3కోట్ల రూపాయలతో టీటీడీ కళ్యాణ మండపం ఏర్పాటు చేస్తున్నామని శిలాఫలకం వేసి భూమి పూజ చేశారని, వారు భూమి పూజ చేశారా లేక క్షుద్రపూజలు చేశారో ప్రస్తుతం ఇక్కడ శిలాఫలకం కానీ భూమిపూజ చేసిన ఆనవాలు కూడా లేవని అన్నారు. నిజంగా టీటీడీ కళ్యాణ మండపం మంజూ రు అయ్యివుంటే శిలాఫల కం, భూమి పూజ అనవాలు ఉండేవని. వై.వి.సుబ్బారెడ్డి పదవితో పాటు శిలాఫలకం బోర్డు కూడా బుగ్గన ఇంటికి తీసుకపోయాడా..? అని అన్నారు. అదే విధంగా బుగ్గన కి 24గంటలు సమయం ఇస్తున్నామని మంజూరు అయ్యివుంటే మంజూరు అయిన లెటర్ చూపించాలని లేని పక్షంలో డోన్ నియోజకవర్గ ప్రజలను మోసం చేసినందుకు గాను క్షమాపణలు చెప్పాలని అన్నారు. మంజూరు కాకపోయినా కానీ డోన్ నియోజకవర్గ ప్రజలను మోసం దుర్మార్గమని డోన్ ప్రజలు బుగ్గన చేస్తున్నా మోసాలను గమనిస్తున్నారని బుగ్గనకు డోన్ నియోజక వర్గ ప్రజలే తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డోన్ నియోజక వర్గ టీడీపీ సలహాదారుల కమిటీ అధ్యక్షులు మురళీ కృష్ణ గౌడ్, డోన్ పట్టణ టీడీపీ అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, నంద్యాల జిల్లా టీడీపీ బీసి సెల్ అధ్యక్షులు ప్రజా వైద్యశాల బెస్తా మల్లికార్జున, అడ్వకేట్ హారుణ్ ,నంద్యాల జిల్లా టీడీపీ కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## చిరుతపులి దాడిలో బాలిక మృతి

- కన్నీటి పర్యంతమైన తిరుపతి నియోజకవర్గ ఇంచార్జి మున్నూరు సుగుణమ్మ



తిరుపతి (చైతన్యరథం): రూయ హాస్పిటల్ మార్చురి వద్ద నియోజకవర్గ ఇంచార్జి సుగుణమ్మ మాట్లాడుతూ..తిరుమల కాలి నడక దారిలో ఆరు నెలల బాలిక లక్షిత ను దారుణంగా పులి చేత చిక్కబడి ఘోరంగా చనిపోవడం జరిగింది. దీనికి తిరుమల తిరుపతి దేవస్థానం యాజమాన్యం అధికారులు బాధ్యత వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అధికారులు బాధ్యతారా హిత్యంగా ప్రవర్తించడం వల్లే చిన్నారి చిరుతకు బలయిందని ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు అధికారులు తీసుకోవాలని, ఈ విషయమై ఆమె తీవ్రంగా ఖండించారు.

## వైసీపీ నుండి టీడీపీలోకి చేరిక



బేతంచేర్ల (చైతన్యరథం): ఆర్.ఎస్.రంగాపురం గ్రామంలో వైసిపి కి చెందిన 5కుటుంబాలు బేతంచేర్ల మండలం టీడీపీ అధ్యక్షులు ఉన్నాం ఎల్లనాగయ్య అధ్వర్యంలో డోన్ నియోజక వర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి సమక్షంలో టిడిపిలోకి చేరారు. ఈ సందర్భంగా ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర అభివృద్ధి టీడీపీ తోనే సాధ్యం అనే ఉద్దేశ్యంతో వైసిపికి చెందిన 5కుటుంబాలు టీడీపీ లోకి చేరారని వైసీపీ ఎంత కష్టపడిన గుర్తింపు లేదనే, రాష్ట్రం లో ప్రజావ్యతిరేక పాలన సాగుతుందని ఈ దుర్మార్గ పాలనకు చరమగీతం పాడేందుకే టీడీపీలోకి చేరారని అన్నారు.

వైసీపీ నుండి టీడీపీలోకి చేరినవారు: యు.మద్దిలేటి, యు.అగ్గిరాజు,మదనగోపాల్, మధు శేఖర్,మధుక్రిష్ణ, సాగర్. ఈ కార్యక్రమంలో బేతంచేర్ల మండలం, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు సంబంధించిన వివిపాట్‌ల భద్రతను పరిశీలించిన నరసింహ



శ్రీకాళహస్తి (చైతన్యరథం): రేణిగుంట సెంట్రల్ వేర్ హౌసింగ్ గోదాము నందు ఎన్నికలకు సంబంధించిన వివిపాట్‌లను భద్రపరచుకోవడానికి బెంగళూరు బిఈఎల్ కేంద్రము నుండి 5 వాహనాల్లో 6450 వివిపాట్‌లను కొత్తవి తీసుకురావడం జరిగిందని తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ.. తిరుపతి పార్లమెంట్లో రానున్న ఎన్నికల నిమిత్తము రేణిగుంట సెంట్రల్ వేర్ హౌసింగ్ లో గోదాము 5ఏ నందు భద్రపరచారని, అంతేకాక గోదామును పూర్తిగా పరిశీలించి సీసీ కెమెరాలు అమర్చి మరియు పటిష్టమైన పోలీస్ భద్రత ఏర్పాట్లను పరిశీలించి, ఎన్నికల అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రానున్న ఎన్నికల్లో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరగాలని ఎన్నికల అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కిరణ్ యాదవ్ , పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ చంగయ్య యమండల పార్టీఅధ్యక్షుడు మునిచంద్రరెడ్డి రేణిగుంట టవున్ పార్టీ అధ్యక్షుడు మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రోజురోజుకూ సైకిల్ జోరు

- పల్నాడు జిల్లాలో ముగిసిన యువగళం పాదయాత్ర
- లోకేష్‌కు ఘన వీడ్కోలు పలికిన ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట (చైతన్యరథం): రాష్ట్రంలో రోజురోజుకూ సైకిల్ జోరు పెరుగుతోందని.. తెలుగుదేశం పార్టీ గాలి వీస్తోందని మాజీమంత్రి, టీడీపీ సీనియర్ నేత ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. లోకేష్ యువగళం, చంద్రబాబు పర్యటనలతో వైసీపీ ఉక్కిరిబిక్కిరి అవుతోందని.. రానున్న ఎన్నికల్లో ఆ పార్టీ సింగిల్ డిజిట్ కే పరిమితం కానుందని ప్రత్తిపాటి తెలిపారు. యువగళం పాదయాత్ర పల్నాడు జిల్లాలో దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా పొడపాడు సమీపంలోని గుంటూరు జిల్లా సరిహద్దు ప్రాంతంలో లోకేష్ కు పల్నాడు జిల్లా టీడీపీ నేతలతో కలిసి ప్రత్తిపాటి సాదరంగా వీడ్కోలు పలికారు. లోకేష్‌ను ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని వీడ్కోలు పలికారు. పల్నాడు జిల్లాలోకి యువగళం ప్రవేశించిన దగ్గర నుంచి పూర్తయ్యే వరకు లోకేష్‌తో కలిసి ప్రత్తిపాటి పాదయాత్రలో నడిచారు. లోకేష్‌కు వీడ్కోలు పలికిన అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ... జనం నీరాజనాలు, పార్టీ శ్రేణుల ఆనందోత్సాహాల మధ్య యువగళం పాదయాత్ర అప్రతిహతంగా కొనసాగుతోందని.. పల్నాడులో యువగళం పాదయాత్రకు కనీవినీ ఎరుగనిరీతిలో స్పందన లభించిందన్నారు. ఊహించని ప్రజాదరణతో పాదయాత్ర సాగుతోందని.. నియోజకవర్గాల్లోని ఓటర్లలో సగం మంది లోకేష్ పాదయాత్రకు తరలివస్తున్నారని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. పాదయాత్రకు వెల్లువలా జనం తరలివస్తున్నారని.. పల్నాడులో యువగళం పాదయాత్ర అనుకున్నదానికి మించి విజయవంతం అయ్యిందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ఎక్కడకు వెళ్లినా ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి బ్రహ్మరథం పడుతున్నారని.. లోకేష్ వెంట నడుస్తున్న జన ప్రవాహమే అందుకు నిదర్శనమని ప్రత్తిపాటి అన్నారు. ప్రజలతో మమేకమవుతూనే.. పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారని.. పల్నాడులో అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష అదరణ లభించిందని.. ప్రజల సమస్యలు, కష్టాలను విని లోకేష్ వారికి భరోసా కల్పించారని తెలిపారు. వైసీపీ పాలనలో జరిగిన అరాచకాలన్నీ యువగళం పాదయాత్ర ద్వారా బయటకొస్తున్నాయని.. వైసీపీని శాశ్వతంగా బహిష్కరించే రోజులు దగ్గర పడ్డాయని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు.

నారా లోకేష్ సహకారంతో

## 40 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

- శిక్షణ పొందిన "21"వ బ్యాచ్ మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ



మంగళగిరి (చైతన్యరథం) : ఉపాధి కోసం ఎవరిపై ఆధారపడకుండా మంగళగిరి నియోజకవర్గంలోని ప్రతి మహిళ స్వయం ఉపాధి పొందాలని, తన కాళ్ళపై తాను నిలబడాలన్న ఉద్దేశ్యంతో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్త్రీ శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు టీడీపీ మహిళ రాష్ట్ర కార్యదర్శి వింజమూరి ఆషాబాల అన్నారు. స్త్రీ శక్తి కార్యక్రమంలో భాగంగా మంగళగిరి రూరల్, మంగళగిరి పట్టణంలో 60 రోజుల పాటు శిక్షణ పూర్తి చేసుకున్న 21వ బ్యాచ్‌కు చెందిన 40 మంది మహిళలకు శనివారం నియోజకవర్గ తెలుగుమహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ చేశారు. మహిళల అభ్యున్నతి కోసం, వారి జీవనోపాధి కోసం కృషి చేస్తున్న నారా లోకేష్ కు కుట్టుమిషన్లు అందుకున్న లబ్ధిదారులు ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా వింజమూరి ఆషాబాల మాట్లాడుతూ మహిళలు ఇంటి దగ్గరే ఉండి పని చేసుకునే విధంగా మహిళల జీవనోపాధికి నారా లోకేష్ అసరా కల్పిస్తున్నట్లు తెలిపారు. టీడీపీతోనే మహిళాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మహిళలు అంతా ఏకమై రానున్న ఎన్నికలలో నారా లోకేష్‌ను భారీ మేజార్టీతో గెలిపించాలని కోరారు. టీడీపీ అధికారంలోకి వస్తూనే 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు 'ఆడబిడ్డ నిధి' కింద నెలకు రూ.1500లు, దీపం పథకం కింద ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడంతో పాటు 'తల్లికి వందనం' పథకం కింద ఇంట్లో చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికీ ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15000, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి సౌకర్యాలను కల్పించడం జరుగుతుందన్నారు. రైతులకు ఏటా రూ. 20 వేలు ఆర్థిక సాయం, రాష్ట్రంలోని ఖాళీగా ఉన్న 20 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయడం, నిరుద్యోగులకు నెలకు రూ. 3వేలు ఆర్థిక సాయం అందజేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి, మంగళగిరి పట్టణ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఊట్ల దుర్గామల్లేశ్వరి, మంగళగిరి పట్టణ తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు కానూరి నాగలక్ష్మి, మంగళగిరి పట్టణ తెలుగు మహిళ కార్యదర్శులు ఉడత లావణ్య, సారమేకల మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ మహాశక్తి చైతన్య రథయాత్ర

- సంక్షేమ పథకాల హామీలను వివరించిన తెలుగు మహిళలు
- తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయి కల్యాణి



బాపులపాడు (చైతన్యరథం): తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే, వంగలపూడి అనిత ఆదేశాల మేరకు కృష్ణా జిల్లా, గన్నవరం నియోజకవర్గం, బాపులపాడు మండలం, బండారుగూడెంలో తెలుగు మహిళ విభాగం అధ్వర్యంలో శనివారం మహాశక్తి చైతన్య రథయాత్ర చేపట్టారు. ఇంటింటికి తిరిగి టీడీపీ మిని మెనిఫెస్టోలో మహిళలకు ఇచ్చిన "మహాశక్తి" హామీలను వివరించారు. సాయి కల్యాణి మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో టీడీపీని మీరు గెలిపిస్తే.. మహాశక్తిలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతాయని , మహిళలు ఆర్థికాభివృద్ధిలో, కుటుంబానికి అండగా ఉంటారని ఆమె అన్నారు. వచ్చే ఎన్నికలలో టీడీపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు మండల టీడీపీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం, తెలుగు మహిళ కృష్ణా జిల్లా అధికార ప్రతినిధి వడ్డీల్లి లక్ష్మీ, గన్నవరం నియోజకవర్గ అధ్యక్షురాలు మేడేపల్లి రమా, గన్నవరం మండల ప్రధాన కార్యదర్శి తంగిరాల మల్లీశ్వరి, తెలుగు యువత కృష్ణా జిల్లా అధికార ప్రతినిధి మందాడి రవీంద్ర, తెలుగు మహిళలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాశక్తి ద్వారా ప్రతి కటుంబానికి లబ్ధి

- పెనమలూరులో యర్లగడ్డ సుచిత్ర ఆధ్వర్యంలో ఇంటింటికి మహాశక్తి కార్యక్రమం



పెనమలూరు (చైతన్యరథం): తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలోని మహిళలకు మహాశక్తి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, రూరల్ ప్రాంతాల్లోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఆర్థిక సాయం, కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి చదువుకునేందుకు సంవత్సరానికి రూ.15,000 రూపాయలు అందించడం జరుగుతోందని రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర తెలిపారు. శనివారం కంకిపాడు మండలం, దావులూరు గ్రామంలో మహాశక్తి కార్యక్రమంపై ఇంటింటి ప్రచారం చేపట్టారు. జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా దెబ్బతిన్నారని, మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. కుటుంబం గడపడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, సైకో పోవాలి –సైకిల్ రావాలి అనే నినాదంతో మహిళలందరూ చంద్రబాబుకి మద్దతు పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో పంద్రాజు సుధారాణి, జరీనా బేగం, పాలడుగు మాధురి తదితరులు పాల్గొన్నారు.

## అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్తా!

- సస్పెండైన ఎంపీ అధీర్ రంజన్ చౌదరి వెల్లడి



న్యూఢిల్లీ: లోక్‌సభ నుంచి తనను సస్పెండ్ చేయడంపై అవసరమైతే సుప్రీం కోర్టుకు వెళ్తానని లోక్‌సభలో విపక్ష కాంగ్రెస్ నేత అధీర్ రంజన్ చౌదరి తెలిపారు. దేశ రాజధానిలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో మీడియాతో శనివారం ఆయన మాట్లాడుతూ, తన పార్లమెంటు చరిత్రలో ఇంతకు ముందెప్పుడూ ఈ తరహాలో సస్పెన్షన్‌ను చూడలేదన్నారు. విపక్షాల గొంతు నొక్కేందుకు ఉద్దేశపూర్వకంగానే అధికార పార్టీ ఈ చర్యకు దిగిందని అన్నారు. ఇలాంటి చర్యలతో పార్లమెంటరీ ప్రజాస్వామ్య స్ఫూర్తి నీరుగారుతుందన్నారు.

లోక్‌సభలో ప్రధాని మోదీ, ఇతర మంత్రులు మాట్లాడుతున్నప్పుడు పదేపదే అడ్డుతగులుతున్నారంటూ అధీర్ రంజన్ చౌదరిపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి సస్పెన్షన్ తీర్మానాన్ని ప్రవేశపెట్టడంతో ఈనెల 10న ఆయనను సస్పెండ్ చేశారు. ఇందుకు నిరసనగా కాంగ్రెస్ ఎంపీలు సభ నుంచి వాకౌట్ చేశారు. అనంతరం ఈ తీర్మానాన్ని మూజువాణి ఓటుతో సభ ఆమోదించింది. మోదీపై అధీర్ రంజన్ చేసిన కొన్ని వ్యాఖ్యలను సైతం రికార్డుల నుంచి తొలగించారు.

## ఉప్పొంగి ప్రవహిస్తున్న బియాస్ నది



మండి : హిమాచల్ ప్రదేశ్‌లో బియాస్ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. గత కొన్ని రోజుల నుంచి ఆ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో బియాస్ నది ఉప్పొంగుతోంది. మండి జిల్లాలోని పాండో ప్రాంతంలో భారీగా వర్షాలు పడుతున్నాయి. చండీఘడ్-మనాలి, చండీఘడ్-కులు హైవేలను మూసివేశారు. అక్కడ ఆ రహదారి వెంట కొండచరియలు విరిగి పడుతున్నాయి. మండి-పండోహ్ మధ్య ట్రాఫిక్‌ని ఆపేశారు.

కటౌలా మార్గంలో ఉన్న ప్రత్యామ్నాయ రూటును కూడా బ్లాక్ చేశారు. అక్కడ కూడా కొండచరియలు విరిగిపడ్డాయి. శుక్రవారం నుంచి ఎడతెరిపిలేకుండా మండిలో వర్షం పడుతోంది. దీంతో స్థానికంగా జనజీవనం స్తంభించిపోయింది.

### ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లుతో పాటు

# మరో మూడు బిల్లులకు రాష్ట్రపతి ఆమోదముద్ర

- చట్టరూపం దాల్చిన నాలుగు బిల్లులు -



న్యూఢిల్లీ : ఢిల్లీ సర్వీసుల బిల్లు చట్టరూపం దాల్చింది. ఇటీవలి పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో ఈ బిల్లు ఉభయ సభల ఆమోదం పొందింది. తాజాగా శనివారం దీనికి రాష్ట్రపతి ఆమోదముద్ర వేశారు. ఈ నేపథ్యంలో బిల్లు చట్టరూపం దాల్చింది. బిల్లు చట్టరూపం దాల్చడంతో ఇకపై ఢిల్లీలో ఐఏఎస్, ఐపీఎస్ లు సహా ప్రభుత్వ అధికారుల నియామకాలు, బదిలీలపై నియంత్రణ కేంద్ర ప్రభుత్వం చేతుల్లోకి వెళ్లిపోయింది. ఢిల్లీ బిల్లుతో పాటు మరో మూడు బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు, జనన మరణాల నమోదు (సవరణ) బిల్లు, జన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు, ఢిల్లీ గవర్నమెంట్ ఆఫ్ నేషనల్ క్యాపిటల్ టెరిటరీ (సవరణ) బిల్లు ఇప్పుడు రాష్ట్రపతి సంతకంతో చట్టాలుగా మారాయి. ఢిల్లీ సర్వీసుల బిల్లుపై చర్చ సందర్భంగా ఉభయ సభల్లో తీవ్ర ఆందోళన నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ బిల్లును విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఢిల్లీ అధికార యంత్రంగంపై నియంత్రణను కేంద్రానికి కట్టబెట్టేలా దేశ రాజధానిలో సేవల నియంత్రణపై తీసుకొచ్చిన బిల్లుకు ప్రతిపక్ష ఇండియా కూటమి నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమయింది. లోక్‌సభలో ఈ బిల్లు ఓటింగ్ సమయంలో ప్రతిపక్ష కూటమి ఎంపీలు సభ నుంచి వాకౌట్ చేశారు. దీంతో మూజువాణీ ఓటుతో ఇది సభ ఆమోదం పొందింది. రాజ్యసభలో ఈ బిల్లుకు అనుకూలంగా 131 మంది ఎంపీలు, వ్యతిరేకంగా 102 మంది ఓటు వేయటంతో ఆమోదం పొందింది. బిల్లు ఆమోదానికి ముందు, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ .. ఢిల్లీ ప్రజలను బానిసలుగా చేయడమే ఈ బిల్లు లక్ష్యమని ట్వీట్ చేశారు.

లోక్‌సభలో మణిపూర్ అంశంపై జరుగుతున్న గందరగోళం మధ్యనే డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ (డీపీడీపీ) బిల్లు మూజువాణీ ఓటుతో ఆమోదం పొందింది. ప్రతిపక్షాలు కోరిన కొన్ని సవరణలు వీగిపోయాయి. ఆన్‌లైన్ వేదికల ద్వారా వ్యక్తుల డేటా దుర్వినియోగాన్ని అరికట్టడానికి ఉద్దేశించిన ఈ బిల్లులో సమాచార గోప్యత ఉల్లంఘనలకు రూ. 250 కోట్ల వరకు జరిమానా విధించేలా నిబంధనలను పొందుపరిచారు. అయితే ఈ బిల్లులో కేంద్రానికి, కొన్ని కేంద్ర సంస్థలకు విస్తృత మినహాయింపులు ఇచ్చే వివాదాస్పద నిబంధనపై ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ప్రతిపాదిత చట్టంలోని కొన్ని నిబంధనలపై ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా కూడా ఆందోళన వ్యక్తం చేసింది, అవి పత్రికా స్వేచ్ఛపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయని పేర్కొంది.

జనన మరణాల నమోదు (సవరణ) చట్టం డిజిటల్ జనన ధృవీకరణ పత్రాలను వినియోగంలోకి తేవడానికి మార్గం సుగమం చేస్తుంది. వయసుకు సంబంధించి ఏకైక నిశ్చయాత్మక రుజువు అవుతుంది. విద్యాసంస్థల్లో ప్రవేశాలు, డ్రైవింగ్ లైసెన్స్ జారీ, వివాహ నమోదు, ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు, ఆహార సంక్షేమ పథకాలు పొందేందుకు జనన ధృవీకరణ పత్రాన్ని ఉపయోగించవచ్చు.

జన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) చట్టం 42 చట్టాలలోని 183 నిబంధనలలో సవరణల ద్వారా చిన్న చిన్న నేరాలకు శిక్షనుండి మినహాయింపు ఇవ్వడం ద్వారా వ్యాపార సౌలభ్యాన్ని ప్రోత్సహించడానికి ప్రయత్నిస్తుంది. చిన్న చిన్న నేరాలకు కోర్టు ప్రాసిక్యూషన్ అవసరం ఉండదు.

# కొత్త బిల్లులకు హిందీ పేర్లపై డీఎంకే అభ్యంతరం

చెన్నై: బ్రిటిష్ కాలం నాటి క్రిమినల్ చట్టాల స్థానంలో శుక్రవారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లులకు కేంద్ర ప్రభుత్వం హిందీ పేర్లను పెట్టడాన్ని తమిళనాడులోని అధికార డీఎంకే వ్యతిరేకించింది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్, డీఎంకే ఎంపీ విల్సన్ ఈ బిల్లుల పేర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన మూడు బిల్లులకు హిందీ పేర్లు పెట్టడం ద్వారా భారతదేశం అంతటా హిందీని బలవంతంగా రుద్దే ప్రయత్నం చేస్తోందని ఎంపీ విల్సన్ ఆరోపించారు. పార్లమెంట్ సమావేశాలకు హాజరైన తర్వాత ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన ఆయన శనివారం చెన్నై విమానాశ్రయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మూడు బిల్లుల పేర్లను ఇంగ్లీషులోకి మార్చాలని అభ్యర్థించారు. హిందీని బలవంతంగా అమలు



చేయకూడదు. అది రాజ్యాంగ విరుద్ధం అన్నారు. భారతదేశంలో అనేక భాషలు ఉన్నాయి.. ఈ మూడు బిల్లుల పేర్లు హిందీలో ఉన్నాయి.. ప్రజలకు అర్థం కావడం లేదు.. ఆ పేర్లు ఉచ్చరించడం కష్టం.. ఇది భారతదేశం అంతటా హిందీని బలవంతంగా ప్రవేశపెట్టడానికి దారి తీస్తుంది.. ఇంగ్లీష్ దేశ ప్రజలందరి కామన్ భాష. మూడు బిల్లుల పేర్లను ఇంగ్లీషులోకి మార్చాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ చర్య రాజ్యాంగ విరుద్ధం అని అభివర్ణించారు.

తమిళనాడు ముఖ్యమంత్రి డీఎంకే స్టాలిన్ కూడా ఆ బిల్లులకు హిందీ పేర్లపై నిరసన వ్యక్తం చేశారు. కేంద్రం చర్య భాషా సామ్రాజ్యవాదానికి దారి తీసేలా ఉందన్నారు. భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య... ఈ బిల్లుల పేర్లేమిటి అని ప్రశ్నించారు. ఇది భారతీయ వైవిధ్యాన్ని కాలరాసేందుకు కేంద్రం తీసుకున్న దుందుడుకు చర్యగా అభివర్ణించారు. ఇది సమైక్య భారత దేశ మూలాలను కించపరచడమేనన్నారు. ఇకపై తమిళం అనే పదాన్ని కూడా ఉచ్చరించే నైతిక హక్కు బీజేపీకి, ప్రధాని మోదీకి లేదు అని స్టాలిన్ 'ఎక్స్' (గతంలో ట్విట్టర్)లో పోస్ట్ చేశారు.

# వయనాడ్‌లో రాహుల్ పర్యటన..



- గిరిజనులతో భేటీ

కేరళ : లోక్‌సభ సభ్యత్వం పునరుద్ధరించిన తర్వాత కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తొలిసారిగా తన పార్లమెంట్ నియోజకవర్గమైన కేరళలోని వయనాడ్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రాహుల్ మాట్లాడుతూ మణిపూర్‌లో వేలాది మంది ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. ఒకరి ఇల్లు తగులబెట్టారని, ఓ సోదరిపై అత్యాచారం జరిగిం దని, సోదరుడు, తల్లిదండ్రులను చంపారని ఆయన విమర్శించారు. మణిపూర్ అంతటా ఎవరో కిరోసిన్ పోసి నిప్పంటించినట్లుగా దాష్టీకం చేశారన్నారు. పార్లమెంట్‌లో ప్రధాని 2.13గంటలు మాట్లాడారన్న రాహుల్.. మణిపూర్ అంశంపై రెండు నిమిషాలే మాట్లాడారని, ఈ సమయంలో నవ్వారని విమర్శిం చారు. ఇదిలా ఉండగా రాహుల్ తోడా గిరిజన సంఘం సభ్యులను కలిసి మాట్లాడారు. గిరిజనులు రాహుల్ గాంధీని మళ్లీ ప్రధానిగా ఇక్కడకు ఆకాంక్షిస్తున్నామని తెలియజేశారు. ఆ తర్వాత ఆయన గిరిజనుల దేవతను దర్శించుకున్నారు.

### గురువాయూర్ దేవాలయానికి

## తమిళనాడు సీఎం సతీమణి బంగారు కిరీటం బహుకరణ

తమిళనాడు : కేరళలోని గురువాయూర్ దేవాలయాన్ని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సతీమణి దుర్గా స్టాలిన్ సందర్శించారు. ఈ సందర్భంగా గురువాయూర్ దేవాలయానికి బంగారం కిరీటం సమర్పించారు. ఈ కిరీటం విలువ సుమారు రూ.14 లక్షలు ఉంటుందని అంచనా. ఆ కిరీటం 32 సావరిన్ల బంగారం తయారు చేసినట్లు తెలుస్తున్నది. భక్తి పూర్వకంగా దుర్గా స్టాలిన్ ఈ కిరీటాన్ని దేవాలయానికి సమర్పించారు. కిరీటంతోపాటు దేవుడికి నిత్య పూజలు చేయడంలో వినియోగించే గంధపు చెక్కలను పొడి చేసే గ్రైండింగ్ మిషన్ కూడా దేవాలయానికి అందజేశారు. ఈ యంత్రం విలువ రూ.2 లక్షలపై మాటే.



## పాఠశాలపై పిడుగు..

- 17 మంది విద్యార్థులకు తీవ్ర గాయాలు



భువనేశ్వర్ : ఒడిశాలోని కేంద్రపడ జిల్లాలో పిడుగులు బీభత్సం సృష్టించాయి. గరద్‌పూర్ పాఠశాలపై పిడుగు పడింది. విద్యార్థులు తమ తరగతి గదుల నుంచి బయటకు వస్తున్న సమయంలో పిడుగు పడటంతో 17 మంది విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో వారిని హుటాహుటీన చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. బాధిత విద్యార్థులంతా 6, 7 తరగతులకు చెందిన వారని ఉపాధ్యాయులు తెలిపారు. 17 మందిలో 9 మంది పరిస్థితి విషమంగా ఉండటంతో.. మెరుగైన చికిత్స కోసం కేంద్రపడ జిల్లా ప్రధాన ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఇందులో ఇద్దరి పరిస్థితి అత్యంత విషమంగా ఉందని డాక్టర్లు పేర్కొన్నారు. బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

# మయన్మార్, చైనాలను వణికిస్తున్న వరదలు

**- మయన్మార్‌లో ఐదుగురు, చైనాలో ఇద్దరు మృతి -**







బ్యాంకాక్: మయన్మార్‌లో జూలై నుండి కురుస్తున్న వర్షాల కారణంగా ఐదుగురు మరణించారు. 60వేల మంది నిరాశ్రయులయ్యారు. మృతుల్లో నలుగురు చిన్నారులు ఉన్నారని సాంఘిక సంక్షేమ, సహాయ, పునరావాస మంత్రిత్వ శాఖ డైరెక్టర్ లే ష్వే జిన్ ఓ శుక్రవారం తెలిపారు. భారీ వర్షాలు, పెరుగుతున్న నదీజలాల కారణంగా దక్షిణాది రాష్ట్రాలైన కైన్, మోన్‌లోని కొన్ని ప్రాంతాలు తీవ్ర పరిస్థితిలో ఉన్నాయని లే చెప్పారు. దక్షిణ బాగో, మధ్య మాగ్వే ప్రాంతాలతో పాటు పశ్చిమ రాష్ట్రమైన రఖైన్‌లోని కొన్ని టౌన్‌షిప్‌లలోని లోతట్టు ప్రాంతాలని వర్షాలతో నీటితో మునిగిపోయాయి. దాదాపు 60వేల మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. 15వేల మంది తమ ప్రాంతాలకు తిరిగి వచ్చారు. భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలమైన మయన్మార్‌లో 45వేల మందికి పైగా ప్రజలు ఆలయాల్లో, పాఠశాలలు తుఫాన్ సహాయక శిబిరాల్లో తలదాచుకున్నారు. వరదలు మరింత తీవ్రమవుతున్నాయి. వరద బాధితల కోసం దేశవ్యాప్తంగా 109 షెల్టర్లను ఏర్పాటు చేశారు. మోన్, కేయిన్, రఖైన్ రాష్ట్రాల్లో చాలా షెల్టర్లు ఏర్పాటు చేయబడ్డాయి. ప్రస్తుత వరద పరిస్థితి అత్యంత దారుణంగా ఉందో లేదో చెప్పడం కష్టం, అని ఆమె ఫోన్‌లో చెప్పారు. వరద ప్రాంతాల్లో పాఠశాలలు మూతపడ్డాయని, బాగోలోని హైవేలోని కొన్ని భాగాలు నీటిలో మునిగిపోయాయని ప్రభుత్వ నిర్వహణలోని మయన్మా అలిన్ తెలిపారు. బాగో, కయిన్, రఖైన్‌లోని సహాయ శిబిరాల్లో అధికారులు ఆహారం, తాగునీరు, మందులు, ఇతర అవసరమైన సహాయాన్ని అందిస్తున్నారని చెప్పారు. సోమవారం, భారీ వర్షం కారణంగా ఏర్పడిన కొండచరియలు దాదాపు 61 మీటర్లు (200 అడుగులు) కొట్టుకుపోయాయి - తూర్పు కైన్ రాష్ట్రంలోని కౌకరేక్, మైవాడి టౌన్‌షిప్‌లను కలిపే ప్రధాన పర్వత రహదారి యొక్క పొడవైన భాగం, రద్దీగా ఉండే వ్యాపార మార్గం వర్షాలకు కొట్టుకుపోయింది. ప్రాణనష్టం గురించి ఎటువంటి నివేదిక లేదన్నారు. మైవడ్డీ థాయ్‌లాండ్‌తో సరిహద్దులో ఉన్న కీలకమైన వాణిజ్య కేంద్రం, ట్రాఫిక్ పునఃప్రారంభం కావడానికి ఒక నెల సమయం పడుతుందని ప్రభుత్వ-అధికారులు తెలిపారు.

**ఉత్తర చైనాలో బురద కారణంగా ఇద్దరు మృతి, 16 మంది గల్లంతు**

బీజింగ్: ఉత్తర చైనా నగరమైన జియాన్ సమీపంలో భారీ వర్షాల కారణంగా సంభవించిన బురద కారణంగా ఇద్దరు మృతి చెందారు. 16 మంది గల్లంతయ్యారు. చైనా ఘోరమైన వరదలు, వర్షల కారణంగా దేశంలోని ఉత్తర భాగంలో తుఫాన్ వల్ల మరణించిన వారి సంఖ్య 78కి చేరుకుంది. "ప్రస్తుతం గ్రామంలోని రెండు ఇళ్లు కొట్టుకుపోయాయని, రోడ్లు, వంతెనలు, విద్యుత్ సరఫరాతో సహా మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయని ప్రాథమిక తనిఖీలో తేలింది అని నివేదించారు. మొదట బురదలో చిక్కుకున్న నలుగురిని రక్షించారు. 16 మంది వ్యక్తులు తప్పిపోయినందున శనివారం ఉదయం నుండి సహాయక చర్యలు కొనసాగుతున్నాయని చైనా ప్రభుత్వ తెలిపింది.

## చెత్త కుప్పలో ఇద్దరు నవజాత శిశువుల మృతదేహాలు



బంగ్లాదేశ్: శుక్రవారం (ఆగస్టు 11) రాత్రి ఢాకా యూనివర్సిటీలోని చెత్త కుప్పలో ఇద్దరు నవజాత శిశువుల మృతదేహాలు లభ్యమయ్యాయి. షాబాగ్ పోలీసులు రాత్రి 11:30 గంటల ప్రాంతంలో నవజాత శిశువుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు, శవపరీక్ష కోసం ఢాకా మెడికల్ కాలేజీ హాస్పిటల్ మార్చురీకి తరలించారు. షాబాగ్ పోలీస్ స్టేషన్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ హరున్ ఉర్ రషీద్ సర్దార్ ఈ సమాచారాన్ని ధృవీకరించారు. రాత్రి జాతీయ అత్యవసర హెల్ప్‌లైన్ నుండి కాల్ రావడంతో, ఢాకా యూనివర్శిటీ అమర్ ఎకుషే హాల్ పక్కన ఉన్న ఉపాధ్యాయుల నివాస భవనం గేటు ప్రక్కనే ఉన్న రహదారి నుండి రెండు మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని ఆయన చెప్పారు. డియులోని ఆనందబజార్ ఏరియా వద్ద రోడ్డుపై చెత్త కుప్పలో పాత లుంగీలతో రెండు మృతదేహాలను చుట్టి ఉంచినట్లు తెలిపారు. ఇది కవలలు అని నమ్ముతారు. అ రాత్రి హాస్పిటల్ గైనకాలజీ విభాగాన్ని సంప్రదించగా, అక్కడ కవల శిశువులు ఎవరూ చనిపోలేదు. అందువల్ల, వారు బయట నుండి చనిపోయినట్లు భావించబడుతుంది.

## ఈఫిల్ టవర్‌కు బాంబు బెదిరింపు

**ముందుజాగ్రత్త చర్యగా సందర్శకులను ఖాళీ చేయించిన ఫ్రెంచ్ పోలీసులు**



పారిస్: ప్రపంచంలోనే అత్యధికంగా సందర్శించే పర్యాటక ప్రదేశాలలో పారిస్‌లోని ఈఫిల్ టవర్(Eiffel Tower)లో బాంబు బెదిరింపు ఫోన్ కాల్ వచ్చింది. ఈ నేపథ్యంలో ఈఫిల్ టవర్ మూడు అంతస్తుల్లో ఉన్న సందర్శకులను ఫ్రాన్స్ పోలీసులు ఖాళీ చేయించారు. టవర్ పైన ఉన్న రెస్టారెంట్‌లోని వారిని కూడా అక్కడి నుంచి పంపేశారు. అనంతరం బాంబు స్క్వాడ్, పోలీసులు కలిసి ఈఫిల్ టవర్ అంతటా తనిఖీలు చేపట్టారు. బాంబు బెదిరింపు నేపథ్యంలో శనివారం మధ్యాహ్నం నుంచి సందర్శకులను అనుమతించలేదు.

# భారత్, అంగోలా దేశ రక్షణ, వాణిజ్య సంబంధాలు బలోపేతం





అంగోలా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 2020-21లో 2.14 బిలియన్ డాలర్ల నుండి 2022-23 నాటికి 4.22 బిలియన్ డాలర్లకు పెరిగింది. శుక్రవారం ఇరు దేశాల మధ్య జరిగిన తొలి విదేశాంగ కార్యాలయ సంప్రదింపుల (ఎఫ్‌ఓసి)లో పాల్గొన్న సందర్భంగా రక్షణ, సైన్స్ అండ్ టెక్నాలజీతో సహా పలు రంగాల్లో సంబంధాలను బలోపేతం చేయాలని భారత్, అంగోలాన్ అధికారులు నిర్ణయించారు.

అంగోలా రాజధాని లువాండాలో ఈ సమావేశం నిర్వహించారు. అంగోలా యొక్క బాహ్య వాణిజ్యంలో 10 శాతం వాటాను పంచుకుంటున్న అంగోలా యొక్క మూడవ అతిపెద్ద వాణిజ్య భాగస్వామి కూడా భారతదేశం. ఈరోజు లువాండాలో జరిగిన మొదటి భారతదేశం-ఆంగ్లోవా ప్రారంభ విదేశాంగ కార్యాలయ సంప్రదింపుల సందర్భంగా, రెండు పక్షాలు ప్రస్తుత ద్వైపాక్షిక సంబంధాలపై సమగ్ర సమీక్షను నిర్వహించాయి. పరస్పర ఆసక్తి ఉన్న ప్రాంతీయ, అంతర్జాతీయ సమస్యలపై కూడా వారు అభిప్రాయాలను పంచుకున్నారు. కఠినమైన వజ్రాల వ్యాపారం, వ్యవసాయం, ఆహార ప్రాసెసింగ్, రక్షణ సహకారం రంగాలలో మెరుగైన సహకారానికి అందుబాటులో ఉన్న అవకాశాలపై వివరణాత్మక చర్చలు నిర్వహించారు

# శత్రువులను ఎదుర్కొనేందుకు శ్రీనగర్‌లో మిగ్-29 యుద్ధ విమానాలు

భారత్.. పాకిస్తాన్, చైనా బలగాల నుంచి ఫ్రంట్ లైన్ ముప్పును ఎదుర్కోవడానికి భారత్ శ్రీనగర్ ఎయిర్ బేస్ వద్ద అప్‌గ్రేడ్ చేసిన మిగ్-29 ఫైటర్ స్క్వాడ్రన్‌ను మోహరించింది. ట్రైడెంట్ స్క్వాడ్రన్ ను ఇప్పుడు డిఫెండర్స్ ఆఫ్ ది నార్త్ అని పిలుస్తారు. ఇది శ్రీనగర్ ఎయిర్ బేస్‌లోని మిగ్-21 స్క్వాడ్రన్ స్థానంలో ఉంది. ఇక్కడ ఎప్పుడూ పాకిస్తాన్ నుండి బెదిరింపులను ఎదుర్కొంటుంది. శ్రీనగర్ కాశ్మీర్ లోయ మధ్యలో ఉంది. ఇది మైదాన ప్రాంతాల కంటే అత్యధిక ఎత్తులో ఉంటుంది. సరిహద్దుకు సమీపంలో ఉన్నందున ఎక్కువగా ప్రతిస్పందించే విమానాన్ని ఉంచడం వ్యూహాత్మకంగా మంచిది. మెరుగైన ఏవియానిక్స్, దీర్ఘ-శ్రేణి క్షిపణులతో అమర్చబడి ఉంది. మిగ్-29 ఈ ప్రమాణాలన్నింటినీ నెరవేరుస్తుంది. దీని కారణంగా మేము రెండు వైపులా శత్రువులను ఎదుర్కోగలము".. అని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ పైలట్ స్క్వాడ్రన్ లీడర్ విపుల్ శర్మ చెప్పారు. మిగ్-29లు మిగ్-21 కంటే వివిధ ప్రయోజనాలను పొందుతాయి, ఇది కాశ్మీర్ లోయలో తమ బాధ్యత యొక్క ప్రాంతాన్ని చాలా కాలం పాటు సమర్థవంతంగా కాపాడుకునే అవకాశాన్ని కలిగి ఉంది. ప్రతి 2019 తర్వాత బాలాకోట్‌లో



ఎఫ్-16ని ఎలా కొట్టవచ్చో గుర్తించింది. పాకిస్థాన్ ఉగ్రవాద శిబిరాలపై వైమానిక దాడి. మిగ్-29 నవీకరణల తర్వాత చాలా సుదూర గాలి నుండి గగనతలానికి క్షిపణులు, గాలి నుండి భూమికి అయుధాలను కలిగి ఉంది. పబ్లిక్ అథారిటీ ద్వారా మిలిటరీకి అందించిన సంక్షోభ సముపార్జన సామర్థ్యాలను ఉపయోగించి ఘోరమైన అయుధాలను కూడా కలిగి ఉంది. "వివాద సమయాల్లో శత్రు విమానాల సామర్థ్యాలను అడ్డుకునే సామర్థ్యం కూడా ఈ యుద్ధ విమానాలకు అందించబడిందని అధికారులు వెల్లడించారు. మరో పైలట్, స్క్వాడ్రన్ లీడర్ శివం రాణా మాట్లాడుతూ, అప్‌గ్రేడ్ చేసిన విమానం రాత్రిపూట విజన్ గాగుల్స్‌తో సాయంత్రం పని చేయగలదని, దాని వైమానిక ఇంధనం నింపే సామర్థ్యం కారణంగా మరింత విస్తరించిన భూభాగాన్ని కలిగి ఉందని చెప్పారు. ఈ విమానం యొక్క అతిపెద్ద సామర్థ్యం పైలట్‌లు, ఈ విమానాలలో సేవలందించడానికి భారత వైమానిక దళం ఎంపిక చేసింది అని చెప్పారు.

# చెల్లికి పెళ్లి.. జరగాలి మళ్ళీ మళ్ళీ

# కడప ఉక్కు పరిశ్రమ

**2018 -**
చంద్రబాబు గారు శంకుస్థాపన,
పనులు ప్రారంభం

**2023 -**
తాను చేసిన
శంకుస్థాపన పక్కన పెట్టి..
మళ్ళీ శంకుస్థాపన





సాక్షి

## కడప స్టీల్ ప్లాంట్‌కు రేపు భూమి పూజ

భూమి పూజ చేసి నిర్మాణ పనులు ప్రారంభించనున్న సీఎం వైఎస్ జగన్

సాక్షి, అమరావతి: సీమవాసుల దశాబ్దాల స్వప్నాన్ని నెరవేరుస్తూ రూ.8,800 కోట్లతో 30 లక్షల టన్నుల వార్షిక ఉత్పత్తి సామర్థ్యంతో జేఎస్‌డబ్ల్యూ గ్రూపు వైఎస్సార్ కడప జిల్లా సున్నపురాళ్లపల్లెలో ఏర్పాటు ... ను సీఎం వైఎస్ జగన్ ... భూమి పూజ చేసి లాం... ర్రు. కార్యక్రమంలో ... సజ్జన్ జిందాల్ కూడా ... హైగ్రేడ్ స్టీల్స్ పేరుతో ... శంకుస్థాపన చేసిన ...

లక్షల టన్నుల సామర్థ్యంతో పరిశ్రమ అందుబాటులోకి తెస్తుంది. నిర్మాణం ప్రారంభించిన 36 నెలల్లో తొలి దశ అందుబాటులోకి తేవాలని జేఎస్‌డబ్ల్యూ లక్ష్యంగా నిర్దేశించుకుంది.

**రూ.700 కోట్లతో మౌలిక వసతుల కల్పన**

రాయలసీమ వాసులకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పించే ఈ స్టీల్ ప్లాంట్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.700 కోట్లతో మౌలిక వసతులు కల్పిస్తోంది. ఈ ప్లాంట్‌ను జాతీయ రహదారి 67కు అనుసంధానిస్తూ 7.5 కిలోమీటర్ల అప్రోచ్ రోడ్డు నిర్మిస్తోంది. ప్రొద్దుటూరు – ఎర్రగుంట్ల రైల్వే లైన్‌కు అనుసంధానిస్తూ 10 కిలోమీటర్ల నూతన రైల్వే లైన్ ఏర్పాటు చేయనుంది. మైలవరం రిజర్వాయర్ ...



## కడప ఉక్కు కల సాకారం

వైఎస్సార్ జిల్లా సున్నపురాళ్లపల్లి వద్ద సిద్ధమైన శిలాఫలకం

నేడు శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

ప్రత్యక్షంగా, పరోక్షంగా 25 వేల మందికి ఉపాధి
30 లక్షల టన్నుల వార్షిక సామర్థ్యంతో ఏర్పాటు
రూ.15 వేల కోట్ల పెట్టుబడి అంచనా
ఇప్పటికే కర్మాగారానికి
ముడి ఇనుము, నీటి కేటాయింపులు
వైఎస్సార్ జిల్లాలో ముఖ్యమంత్రి మూడు ...

సాక్షి, అమరావతి/సాక్షి ప్రతినిధి కడప: రాయలసీమ ప్రజల చిరకాల కల నేడు సాకారం కానుంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా 25 వేల మందికి ఉపాధి కల్పించనున్న దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి కలల ప్రాజెక్టు అయిన కడప ఉక్కు కర్మాగారానికి సోమవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. రూ.15 వేల ...

కడప ఉక్కు కల సాకారం

23 Dec, 2019 03:43 IST | Sakshi

**2019 -** పనులు ఆపేసి
మళ్ళీ శంకుస్థాపన చేసిన జగన్ రెడ్డి

